# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | శుక్రవారం-20- జూన్ - 2025 | సంపుటి : 3 | సంచిక : 24 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in


## ఇజ్జత్ ఉంటే రాజీనామా చేసి గెలువాలె

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు హాట్ కామెంట్స్

### సొంత పార్టీ నేతలపై పరోక్ష విమర్శలు



- టీడీపీని భ్రష్టు పట్టించాడని, కేసీఆర్, కేటీఆర్ ను తప్పదారి పట్టించాడని శ్రీహరిని ఉద్దేశించి వ్యాఖ్యలు
- పరకాలలో ఓ దరిద్రమైన నాయకుడు తయారైండని రేవూరిని ఉద్దేశించి కామెంట్
- కార్యకర్తల కోసం పది రోజుల్లో సుస్మిత పటేల్ వస్తదని వెల్లడి
- సురేఖ మంత్రి పదవి ఎక్కడికి పోదు అన్న మురళి
- నీకెందుకు గన్ మెన్లు అని ప్రదీప్ రావును ఉద్దేశించి కొండా ప్రశ్న
- పోలీసుల్లో కోవర్టులు ఉన్నారన్న కొండా మురళి

వరంగల్,తెలంగాణ ముచ్చట్లు:
కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ వార్ నడుస్తుంది. రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు వరంగల్ లో మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. ప్రధానంగా ఆయన సొంత పార్టీ నేతలను టార్గెట్ చేయటం పొలిటికల్ సర్కిల్ లో ఆసక్తికర చర్చ జరుగుతుంది. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యపై కొండా మురళి పరోక్షంగా విమర్శలు చేశారు. కొందరు కొండా సురేఖ మంత్రి పదవి పోతుందని దుష్ప్రచారం చేస్తున్నారు. ఆమె మంత్రి పదవి ఎక్కడికి పోదని, ఆమె మంత్రి పదవిలోనే ఉంటారని కొండా మురళి అన్నారు. వరంగల్ లోని పోచమ్మ మైదాన్ జంక్షన్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గురువారం తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తమ పార్టీ నేతలు, కార్యక ర్తలతో కలిసి ఈ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి స్పీచ్ ఇచ్చారు.

2లో..



## రికార్డు వేగంతో రైతు భరోసా



### నాలుగు రోజుల్లోనే రూ.6405 కోట్లు

### 62.47 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)
రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వానాకాలం పంటల పెట్టుబడి సాయంగా అందిస్తున్న రైతు భరోసాను రికార్డు వేగంతో పంపిణీ చేస్తోంది. తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు జమ చేస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రకటించిన మేరకు ఆర్థిక శాఖ ఏ రోజుకారోజు నిధులను విడుదల చేస్తుంది. వ్యవసాయ శాఖ అందించిన జాబితాల ప్రకారం రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. 16వ తేదీన రైతు నేస్తం వేదికగా స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా చెల్లింపులను ప్రారంభించారు. నాలుగు రోజుల్లోనే రికార్డు వేగంతో రూ. 6,405 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసింది. గురువారం సాయంత్రం వరకు రాష్ట్రంలో అయిదు ఎకరాల్లోపు భూములున్న రైతులందరి ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమయ్యాయి. ఇప్పటివరకు మొత్తం 62.47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులు జమైనట్లు వ్యవసాయ శాఖ ప్రకటించింది. మొత్తం ఒక కోటి ఆరు లక్షల ఎకరాలకు (1.06 కోట్లు) ఎకరాల భూములకు పెట్టుబడి సాయం అందింది. ఒక ఎకరంలోపు 24.22 లక్షల మంది రైతులు, రెండెకరాల లోపు 17.02 లక్షల మంది, మూడు ఎకరాల లోపు 10.45 లక్షల మంది, 4 ఎకరాల లోపు 6.33 లక్షల మంది, 5 ఎకరాల లోపు 4.43 లక్షల మంది ఇప్పటివరకు రైతు భరోసా పథకం ద్వారా లబి పొందారు.వానాకాలం పంటలకు సరైన అదునులో ఎకరానికి రూ.6 వేల చొప్పున పెట్టుబడి సాయం తమ ఖాతాల్లో జమ కావటంతో రాష్ట్రవ్యాప్తంగా రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం రైతు భరోసా నిధులను వేగంగా చెల్లింపులు చేస్తున్న తీరు కొత్త రికార్డు నెలకొల్పింది.

## బనకచర్లను అడ్డుకోండి

- తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా ప్రాజెక్టు ప్రతిపాదన
- జీడబ్ల్యూడీటీ, రాష్ట్ర పునర్విభజన చట్టం ఉల్లంఘనలకు పాల్పడుతున్న ఆంధ్రప్రదేశ్
- గోదావరిలో 1000, కృష్ణాలో 500 టీఎంసీల జలాల వినియోగానికి బ్లాంకెట్ ఎన్వోసీ ఇవ్వండి
- పాలమూరు-రంగారెడ్డి, సమ్మక్క-సారక్క, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు, అన్ని అనుమతులు మంజూరు చేయండి
- మూసీ పునరుజ్జీవనానికి నిధులు కేటాయించండి....
- ఇచ్చంపల్లి-నాగార్జున సాగర్ అనుసంధానంపై చర్చకు సిద్ధం..
- జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వినతి
- రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని స్పష్టీకరణ...

2లో..




## దత్తత పేరుతో వాసాలమర్రిని ఆగం చేసిన కేసీఆర్

- కేసీఆర్ బాధితులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను
- స్వయంగా అందజేసిన మంత్రి పొంగులేటి

వాసాలమర్రి, హైదరాబాద్ (తెలంగాణ ముచ్చట్లు)
వాసాలమర్రి గ్రామాన్ని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆగమాగం చేస్తే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా వాసాలమర్రిలో అర్హులైన 205 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంత్రి గారు మంజూరీ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ వాసాలమర్రి గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని విమర్శించారు.

మిగతా 2లో..



## వ్యవసాయాన్ని కబళిస్తున్న కార్పొరేట్ కంపెనీలు

- నాలుగింటి ఆధీనంలో విత్తనం, పురుగుమందులు
- సరళీకరణ విధానాల దుష్ప్రభావాలతో రైతు ఆత్మహత్యలు
- ధనిక దేశాల్లో రైతులకు సబ్సిడీ ఎక్కువ... మన దేశంలో తక్కువ
- ఉత్పత్తి ఖర్చు తగ్గించి ఎమ్ఎస్పీ నిర్ణయమా? నష్టపోతున్న రైతు
- అన్నదాతపై కరెంట్ మీటర్ల భారంమోపేందుకు కేంద్రం రెడీ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)
మన దేశంలో వ్యవసాయాన్ని నాలుగు కార్పొరేట్ కంపెనీలు మన దేశ వ్యవసాయ రంగాన్ని కలిగిస్తున్నాయని ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ ఆందోళన వ్యక్తం చేశారు. విత్తనాలు, పురుగు మందులు ఆ కంపెనీల గుత్తాధిపత్యంలో (46శాతం) బంధీ అవుతున్నాయని విమర్శించారు. అందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని విమర్శించారు. సరళీకరణ విధానాల(1990) ప్రభావం వ్యవసాయంపై పడిరదన్నారు.

మిగతా 6లో..

## రాష్ట్ర హక్కులకు ముప్పుగా రేవంత్ చర్యలు

- నదుల బేసిన్‌లపై సీఎం రేవంత్‌కు అవగాహనలేమి
- దేవాదుల, బనకచర్ల బేసిన్‌లు కూడా తెలియని పరిస్థితి
- రాష్ట్ర ప్రయోజనాలను పక్కనపెట్టి రాజకీయాలకు ప్రాధాన్యం
- బనకచర్ల విషయంలో ప్రభుత్వం మొద్దునిద్ర
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లోనే సీఎం అజ్ఞానం బయట
- ఏపీకి గోదావరి–కృష్ణా జలాల గ్రీన్‌సిగ్నల్‌పై విమర్శ
- ఆదిత్యనాథ్ దాస్ ఎజెంట్‌గా వ్యవహరిస్తున్నారా?
- కేసీఆర్ కాలంలో గట్టి అభ్యంతరాలు .. ఇప్పుడు తేడా ఎందుకు?
- గత ప్రభుత్వం అంగీకరించిందన్నది అబద్ధం

2లో..




## ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో సిట్ దూకుడు

- ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దర్యాప్తుకు వేగం
- సుప్రీంకోర్టును ఆశ్రయించనున్న పోలీసులు
- ప్రభాకర్‌రావు రిలీఫ్ రద్దుపై ఆలోచన
- కస్టోడియల్ విచారణ కోసం కోర్టులో పిటిషన్ అవకాశం
- నాలుగోసారి విచారణకు హాజరైన ప్రభాకర్‌రావు
- సీనియర్ అధికారుల పేర్లపై రివ్యూ కమిటీ విచారణ
- మహేందర్ రెడ్డి స్టేట్‌మెంట్ రికార్డ్‌కు సిద్ధత




హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)
ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో సిట్ దూకుడు పెంచింది. ప్రభాకర్‌రావు వ్యవహారంలో సిట్ బృందం కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. త్వరలో సుప్రీంకోర్టును పోలీసులు ఆశ్రయించనున్నారు. ప్రభాకర్‌రావు విచారణకు సహకరించడం లేదంటున్న సిట్..

మిగతా 6లో..

## ఇజ్రాయిల్-ఇరాన్ యుద్ధంపై అమెరికా పాత్రకు రష్యా గట్టి హెచ్చరిక

- ట్రంప్ వ్యాఖ్యలపై రష్యా ప్రతినిధి తీవ్ర స్పందన
- అమెరికా సైనిక చర్య దుస్సాహసమని హెచ్చరించిన రష్యా
- ఇరాన్ బుషెహర్ అణు విద్యుత్ ప్లాంట్‌పై దాడి చెర్నోబిల్ తరహా ప్రమాదం కలిగించొచ్చు
- ఇజ్రాయిల్-ఇరాన్ యుద్ధం మరింత భీకరరూపంలోకి
- ఇరాన్ బాలిస్టిక్ క్షిపణుల దాడులతో ఇజ్రాయెల్‌లో హడావుడి



మాస్కో, (తెలంగాణ ముచ్చట్లు)
'ఇరాన్‌పై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధంలో తాము భాగస్వాములం కావొచ్చు. కాకపోవచ్చు' అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై రష్యా ఒకడుగు ముందకేసి మరీ హెచ్చరించింది. ఇరాన్‌పై అమెరికా సైనిక చర్యకు దిగడం సరైన చర్య కాదంటూ హెచ్చరించింది.

మిగతా 6లో..

శుక్రవారం-20- జూన్ 2025

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# ఇజ్జత్ ఉంటే రాజీనామా చేసి గెలువాలె

**వరంగల్,తెలంగాణ ముచ్చట్లు:**

- మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు హాట్ కామెంట్స్
- సొంత పార్టీ నేతలపై పరోక్ష విమర్శలు
- టీడీపీని భ్రష్టు పట్టించాడని, కేసీఆర్, కేటీఆర్ ను తప్పదారి పట్టించాడని శ్రీహరిని ఉద్దేశించి వ్యాఖ్యలు
- పరకాలలో ఓ దరిద్రమైన నాయకుడు తయారైండని రేవూరిని ఉద్దేశించి కామెంట్
- కార్యకర్తల కోసం పది రోజుల్లో సుస్మిత పటేల్ వస్తదని వెల్లడి
- సురేఖ మంత్రి పదవి ఎక్కడికి పోదు అన్న మురళి
- నీకెందుకు గన్ మెన్లు అని ప్రదీప్ రావును ఉద్దేశించి కొండా ప్రశ్న
- పోలీసుల్లో కోవర్టులు ఉన్నారన్న కొండా మురళి



కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ వార్ నడుస్తుంది. రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు వరంగల్ లో మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. ప్రధానంగా ఆయన సొంత పార్టీ నేతలను టార్గెట్ చేయటం పొలిటికల్ సర్కిల్ లో ఆసక్తికర చర్చ జరుగుతుంది. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యపై కొండా మురళి పరోక్షంగా విమర్శలు చేశారు. కొందరు కొండా సురేఖ మంత్రి పదవి పోతుందని దుష్ప్రచారం చేస్తున్నారు. ఆమె మంత్రి పదవి ఎక్కడికి పోదని, ఆమె మంత్రి పదవిలోనే ఉంటారని కొండా మురళి అన్నారు. వరంగల్ లోని పోచమ్మ మైదాన్ జంక్షన్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గురువారం తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తమ పార్టీ నేతలు, కార్యక ర్తలతో కలిసి ఈ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి స్పీచ్ ఇచ్చారు.

వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన తర్వాత అప్పట్లో ఆయన మంత్రివర్గంలో ఉన్న కొండా సురేఖ, ఎమ్మెల్సీగా నేను రాజీనామా చేసి వైఎస్సార్ పార్టీని అనుసరించాం. అదీ కృతజ్ఞత. నిబద్ధత. మరి బయట పార్టీ నుంచి వచ్చిన కొంతమంది నాయకులు తెలుగుదేశం పార్టీలో ఉండి 15 ఏళ్ల పాటు దాన్ని భ్రష్టు పట్టించారు. చంద్రబాబును ఓడించారు. మంత్రి పదవిని అనుభవించారు. ఎవరైనా మూతికి మీసాలు, గడ్డం గీసుకుంటారు, కానీ కనుబొమ్మలను గీసుకునే లీడర్ ను చూశారా. చూడలే మనం. ఇక ఆయన పాపం కేసీఆర్, కేటీఆర్ ను తప్పుదోవ పట్టించాడు. అది నాశనమైపోయింది. మళ్లీ మన కాంగ్రెస్ పార్టీకి వచ్చిండు. ఆయన ఎన్ కౌంటర్ల స్పెషలిస్ట్, కొండా మురళీ లెక్క మీకు ఇజ్జతి ఉంటే, మానవత్వం ఉంటే మీరు బయట పార్టీ నుంచి వచ్చినోళ్ళు రాజీనామా చేసి మళ్లీ గెలవాలి అని కొండా మురళి పరోక్షంగా స్టేషన్ ఘనపురం ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై విమర్శలు చేశారు.

**ఓ దరిద్రమైన నాయకుడు**

కొండా మురళి పిరికోడు కాదు. భయాన్ని భయపెట్టి స్తాడు. చావు నా దగ్గరకు రాదు. దానికి కూడా భయమే. నా దగ్గరకు ధైర్యంగా వచ్చేది బడుగు బలహీన వర్గాల ప్రజలే. పరకాలలో దరిద్రమైన నాయకుడు తయారయ్యిండు. ఓ 75 ఏళ్ల ముసలోడు. నా దగ్గరకు వచ్చిండు. రెండు కాళ్లు అందుకున్నాడు. ఈ ఒక్కసారి నన్ను గెలిపించు, వచ్చేసారి నీకే వదిలిపెడతానని చెప్పిండు. మరి మీ కొండా సుస్మిత పటేల్ ఈ పది రోజుల్లో వస్తది. వచ్చింది ఇక్కడే ఉంది. నెలలో వారం రోజులు కార్యక ర్తల వెంటే ఉంటదని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పరోక్షంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు.

**నీకెందుకు గన్ మెన్లు**

కొండా మురళి ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఆయన సోదరుడైన బీజేపీ నేత ఎర్రబెల్లి ప్రదీప్ రావుపై విమర్శలు చేశారు. అమెరికా నుంచి వచ్చిన పాపపైన దయాకర్ రావు ఓడిపోయాడు. కొండా మురళికి ఎస్కార్ట్ చేసిన పోలీ సులను సస్పెండ్ చేయాలని అంటున్నాడు ప్రదీప్ రావు. మరి నీకెందుకు టు ప్లేస్ టు గన్ మెన్లు అని ప్రదీప్ రావు ను ఉద్దేశించి మురళి అన్నారు.

**-పోలీసుల్లో కోవర్టులు**

పోలీసుల్లో కోవర్టులు ఉన్నారని కొండా మురళి అన్నారు. సీపీ తన కింద పని చేసే వారికి మెమోలు ఇస్తే ఆ కాపీ ఎలా బయటపడుతుందని అన్నారు. వరంగల్ పోలీస్ డిపార్ట్ మెంట్ లో కోవర్టులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని, కోవర్ట్ గా ఉన్న వారిని పక్కన పెట్టాలని కొండా మురళి పేర్కొన్నారు. ఇలా కొండా మురళి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

# దత్తత పేరుతో వాసాలమర్రిని ఆగం చేసిన కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

నాడు గ్రామస్తులతో కేసీఆర్ సంహపంక్షి భోజనం చేసి, ఆగవ్వ అనే వృద్ధురాలిని పక్కన కూర్చోబెట్టుకొని ఇల్లు కట్టిస్తానని ఇచ్చిన హామీ నెరవేర్చలేదని ఇప్పుడు ఆగవ్వ మాటల్లోనే వింటుంటే ఎంతో బాధ కలిగిందన్నారు. ఆగవ్వ చెప్పినట్టు కేసీఆర్ చేసిన పచ్చి మోసం బట్టబయలు అయ్యిందని అన్నారు. కేసీఆర్ మాటలు నమ్మి ఆగవ్వతో పాటు వాసాలమర్రి గ్రామస్తులందరూ ఆగమమయ్యారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.

ఇందిరమ్మ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వాసాలమర్రిని అన్ని విధాలుగా ఆదుకుంటూ అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేస్తుందన్నారు. వాసాలమర్రి లాగానే ఇండ్లు ఇస్తామంటూ బొమ్మను చూపి ఓట్లు వేయించుకున్న కేసీఆర్ ఏ ఒక్క ఊరికి ఇండ్లు ఇవ్వకుండా రాష్ట్రాన్ని అధోగతి పాల్జేశారని విమర్శించారు. రాష్ట్రాన్ని 8 లక్షల కోట్లకు పైగా అప్పుల ఊబిలో ముంచితే ప ప్రభుత్వం అసలు, మిత్తి రూ. 6500 కోట్లు ప్రతి నెలా చెల్లిస్తుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్నివున్నా ఇచ్చిన హామీల మేరకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి ఇంటి గుమ్మానికి చేరుస్తుందని మంత్రి వెల్లడిరచారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణపనులు మొదలు పెట్టడానికి డబ్బులు కూడా లేవని ఆగవ్వ చెప్పడంతో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వెంటనే లక్ష రూపాయలు అందజేశారు. తక్షణమే ముగ్గు పోసి పనులు చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి మంత్రి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు, రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి గారు, జిల్లా కలెక్టర్ , సంబంధిత శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర హక్కులకు ముప్పుగా రేవంత్ చర్యలు

**వరంగల్,తెలంగాణ ముచ్చట్లు:**

'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నదుల బేసిన్‌ల గురించి బేసిక్ నాలెడ్జ్ (కనీస అవగాహన) లేకుండా మాట్లాడారు. బేసిన్ (పరివాహక ప్రాంతం)ల కంటే కూడా బ్యాగుల మీదే నాలెడ్జి బాగా ఉన్నట్లు ఉంది. నదీ పరివాహక ప్రదేశాల గురించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తమ అజ్ఞానాన్ని బయటపెట్టుకుంటూ రాష్ట్రం పరువు తీశారు..' అని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు ధ్వజమెత్తారు. గోదావరి-బనకచర్లపై ఏపీ ప్రభుత్వం గత ఆరు నెలలుగా కేంద్ర మంత్రులను కలుస్తూ అనుమతులు కోరుతుంటే, కనీసం ఆ ప్రాజెక్టు ఏ నది బేసిన్‌లో కడుతున్నారో కూడా సీఎం రేవంత్‌రెడ్డి తెలుసుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. 'రేవంత్‌రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడారు. అంతులేని అజ్ఞానంతో మూర్తీభవించిన మూర్ఖత్వంతో మాట్లాడారు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో తెలియదు. బనకచర్ల ఏ బేసిన్‌లో కడుతున్నారో తెలియదు. ఇవేవీ తెలుసుకోకుండా సీఎం ఏం చేస్తున్నట్లు..?' అంటూ మండిపడ్డారు. గురువారం తెలంగాణ భవన్‌లో పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

**రాష్ట్ర ప్రయోజనాలు పక్కనపెట్టి రాజకీయాలా?**

'తెలంగాణ నీటిపారుదల ప్రాజెక్టులపై సీఎం రేవంత్‌కు అవగాహన, చిత్తశుద్ధి లేదని బుధవారం ఆయన ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో తేలిపోయింది. నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్ కూడా బనకచర్ల ప్రకాశం జిల్లాలో ఉందని చెప్పడం విడ్డూరంగా ఉంది. బనకచర్ల విషయంలో మొద్దు నిద్రలో ఉన్న ప్రభుత్వాన్ని బీఆర్‌ఎస్ అప్రమత్తం చేస్తే, సీఎం మాత్రం రాష్ట్ర ప్రయోజనాలు పక్కనపెట్టి రాజకీయాలు మాట్లాడుతున్నాడు. ఎంపీలతో నిర్వహించిన సమావేశంలో.. 'ఈ భేటీని రాజకీయ వేదికగా మార్చకు.. బనకచర్ల ఆపాలి' అని మా రవిచంద్ర అంటే సీఎం అబద్ధాలకు వేదికగా మార్చారు. ఏపీ జలదోపిడీ, అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోవడం చేతకాని సీఎం చెప్తున్న అబద్ధాలకు అంతు ఉండటం లేదు. రేవంత్‌రెడ్డి కుసంస్కారి.. వదరుబోతు. ఆయన నల్లమల పులిబిడ్డ కాదు..వెకిలి మాటల వెర్రిబిడ్డ. మేం ఉద్యమాల నుంచి వచ్చినం. నీలాగా అడ్డమైన తొక్కులు తొక్కుతూ రాలేదు..' అంటూ హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఏపీకి రేవంత్ దాసోహం అవుతున్నారు..**

'గోదావరిలో 1,000, కృష్ణా నదిలో 500 టీఎంసీలు తెలంగాణకు తీసుకుని, మిగిలిన జలాలను ఏపీకి తరలించుకునేందుకు ముఖ్యమంత్రి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. తెలంగాణ ఆయన జాగీరు కాదు. చంద్రబాబు దయాదాక్షిణ్యాల మీద బతకడాన్ని రేవంత్ మానుకోలేకపోతున్నారు. ఏపీకి దాసోహం అవుతూ బనకచర్లకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. రేవంత్ చేసిన ద్రోహానికి ఆయనను ఉరి తీసినా తప్పులేదు. నదీ జలాల్లో తెలంగాణ హక్కులను ఏపీకి, చంద్రబాబుకు రాసిస్తే ప్రజలు ఊరుకోరు. చంద్రబాబుకు రేవంత్‌కు మధ్య ఆదిత్యనాథ్ దాస్ అనుసంధాన కర్తగా పనిచేస్తున్నాడు. గోదావరి, కృష్ణా జలాలు ఏపీకి దోచి పెట్టేందుకు అవి రేవంత్ అయ్య సొమ్ము కాదు. ఆయన కేవలం తెలంగాణకు కాపలాదారు మాత్రమే..' అని మాజీమంత్రి అన్నారు.



# బనకచర్లను అడ్డుకోండి

**న్యూఢిల్లీ, (తెలంగాణ ముచ్చట్లు)**

తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరిబనకచర్ల ప్రాజెక్టు ప్రీ ఫీజుబిలిటీ రిపోర్ట్‌ను తిరస్కరించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్1980 (జీడబ్ల్యూడీటీ), ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం2014లకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రికి వారు తెలియజేశారు. ఢల్లీలోని శ్రమశక్తి భవన్‌లో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, ఇతర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. బనకచర్ల ప్రాజెక్టు అనుమతుల విషయంలో కేంద్ర ఆర్థిక శాఖ, పర్యావరణ శాఖ వ్యవహరిస్తున్న తీరుతో తెలంగాణ ప్రజలు, రైతుల్లో ఆందోళనలు నెలకొన్నాయని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. గోదావరి వరద జలాల ఆధారంగా బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదిస్తున్నామని ఏపీ చెబుతోందని.. జీడబ్ల్యూడీటీ1980లో వరద జలాలు, మిగులు జలాల ప్రస్తావనే లేదన్నారు. 2014 ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏ రాష్ట్రంలోనైనా నూతన ప్రాజెక్ట్ నిర్మించాలనుకుంటే ముందు ఆ నదీ యాజమాన్య బోర్డు, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), జల్‌శక్తి మంత్రి అధ్యక్షతన రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండే ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించి అనుమతి పొందాలని.. బనకచర్ల విషయంలో ఏపీ వీటన్నింటిని ఉల్లంఘిస్తోందని కేంద్ర మంత్రికి తెలియజేశారు. బనకచర్ల విషయంలో ఏ నిబంధనలు పాటించని ఆంధ్రప్రదేశ్ వరద జలాల ఆధారంగా ప్రాజెక్ట్ చేపడుతున్నామని చెబుతుండడం తీవ్ర అభ్యంతరకరమని జల్ శక్తి మంత్రితో సీఎం పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, జల్‌శక్తి మంత్రిత్వ శాఖ తక్షణమే జోక్యం చేసుకొని బనకచర్ల ప్రాజెక్ట్ ముందుకెళ్లకుండా చూడాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సీడబ్ల్యూసీ పరిధిలోని సాంకేతిక సలహా మండలి నుంచి అనుమతులు పొందకుండానే వరద జలాల పేరుతో పోలవరం కింద పురుషోత్తపట్నం, వెంకటనగరం, పట్టిసీమ, చింతలపూడి ఎత్తిపోతల పథకాలను ఏపీ చేపట్టిందని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలియజేశారు. జీడబ్ల్యూడీటీ1980 నిబంధనల ప్రకారం పోలవరం డిజైన్లు మార్పు చేసిందని, పర్యావరణ అనుమతులకు విరుద్ధంగా పనులు చేపడుతోందని.. తాము అభ్యంతరాలు లేవనెత్తినా పనులు మాత్రం కొనసాగిస్తూనే ఉందని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం వివరించారు. జాతీయప్రాజెక్టు అయిన పోలవరం విషయంలో ఎటువంటి నిబంధనలు ఉల్లంఘించకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. గోదావరిలో వరద జలాలున్నాయని నిజంగా ఏపీ భావిస్తుంటే పోలవరంబనకచర్లకు బదులు కేంద్రం నిధులు ఇచ్చే ఇచ్చంపల్లినాగార్జున సాగర్ అనుసంధానం ద్వారా పెన్నా బేసిన్‌కు నీళ్లు తీసుకెళ్లే విషయంలో చర్చకు తాము సిద్ధమని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి తెలిపారు. కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్2 తీర్పు త్వరగా వెలువడేలా చూడాలని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో తాము ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీపడబోమని, అన్ని వేదికల ద్వారా సమస్యలు సామరస్యపూర్వకంగా పరిష్కారానికి ప్రయత్నిస్తామని సీఎం కేంద్ర మంత్రి పాటిల్ కు తెలియజేశారు. కేంద్ర స్పందన అనుకూలంగా లేకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని కేంద్ర మంత్రికి సీఎం స్పష్టం చేశారు.

**మేం 1500 టీఎంసీలకు వాడుకునేలా అనుమతులు ఇవ్వండి....**

తెలంగాణకు గోదావరి నదిలో 1000 టీఎంసీలు, కృష్ణా నదిలో 500 టీఎంసీలు మొత్తంగా 1500 టీఎంసీల నీటి వినియోగానికి కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) జారీ చేయాలని, దానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 1500 టీఎంసీల నీటితో కోటిన్నర ఎకరాలకు నీరు అందుతుందని.. ఆ తర్వాత ఏపీ చేపట్టే ప్రాజెక్టుల అనుమతుల ప్రక్రియను పరిశీలిస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులకు అనుమతుల ప్రక్రియలో సత్వరం స్పందిస్తూ తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో మాత్రం అలసత్వం ప్రదర్శించడం తగదని జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ వైఖరితో ఇరు రాష్ట్రాల మధ్య పలు అపోహలు, ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. పాలమూరురంగారెడ్డి, సమ్మక్కసారక్క, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు అన్నిరకాల అనుమతులు వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు.

గంగా, యమునా నదుల ప్రక్షాళనకు నిధులిచ్చినట్లే మూసీ పునరుజ్జీవనానికి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో సమావేశం అనంతరం రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. సుదీర్ఘంగా సాగిన సమావేశంలో తమ విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని వెల్లడిరచారు. బనకచర్లకు సంబంధించిన డీపీఆర్ తమకు అందలేదని కేంద్ర మంత్రి తెలిపారని... త్వరలోనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ తెలిపారు. సమావేశంలో ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏ.పి. జితేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 మంజూరు చేయండి...

- కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

**న్యూఢిల్లీ, (తెలంగాణ ముచ్చట్లు)**



హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2 కు సత్వరమే అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢల్లీలో కేంద్ర మంత్రి ఖట్టర్‌తో ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్ 2 అవసరం ఎంతో ఉందని సీఎం కేంద్ర మంత్రికి తెలియజేశారు. రూ.24,269 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. మెట్రో ఫేజ్ 2 సాకారమైతే నగరంలో రాకపోకలు వేగంగా సాగడంతో పాటు రహదారులపై రద్దీ తగ్గుతుందని.. సుస్థిరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి ఖట్టర్‌కు తెలిపారు. పట్టణ వ్యవహారాల శాఖ సూచన మేరకు అవసరమైన సవరణలు చేసి ప్రాజెక్టు డీపీఆర్ సమర్పించిన విషయాన్ని కేంద్ర మంత్రికి సీఎం గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని ఇతర శాఖల నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏ.పి.జితేందర్ రెడ్డి, మెట్రో ఎండీ ఎన్.వి.ఎస్.రెడ్డి, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి పేలిన స్పేస్ఎక్స్ స్టార్‌షిప్

**న్యూఢిల్లీ, (తెలంగాణ ముచ్చట్లు)**

ప్రపంచ కుబేరుడు, టెస్లా బాస్ ఎలాన్ మస్క్‌కు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అంతరిక్ష రంగంలో క్రమంగా పురోగతి సాధిస్తున్న ఆయనకు చెందిన స్పేస్ఎక్స్ ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ప్రయోగాలు వరుసగా విఫలమవుతున్నాయి. తాజాగా స్పేస్ఎక్స్ స్టార్‌షిప్ మరోసారి పేలింది. టెక్సాస్‌లోని ఎలాన్ మస్క్‌కు చెందిన పరీక్ష కేంద్రం వద్ద బుధవారం రొటీన్ స్టాటిక్ ఫైర్ టెస్ట్ నిర్వహించారు. ఈ క్రమంలో అది ఉన్నట్టుండి పేలిపోయింది. ఈ విషయాన్ని స్పేస్ఎక్స్ ఎక్స్ వేదికగా ధ్రువీకరించింది. బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో ఇది జరిగిందని పేర్కొంది. స్టార్‌షిప్ 10వ విమాన పరీక్షకు సిద్ధమవుతున్న తరుణంలో ఈ ప్రమాదం జరిగిందని వెల్లడిరచింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలూ కాలేదని, అధికారులు, సిబ్బంది సురక్షితంగా ఉన్నట్లు తెలిపింది. ప్రమాదానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.





# వ్యవసాయ యోగ్యమైన ప్రతీ ఎకరాకు రైతు భరోసా

- కూసుమంచి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

గత మూడు నాలుగు రోజుల నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ అవుతూ వస్తున్నాయని, రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన ప్రతీ ఎకరాకు రైతు భరోసా ఇస్తామని మరో రెండు మూడు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా నర్సింహుల గూడెం, పూరియా తండా, చింతల తండాలో బీటీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. పోచారంలో అంతర్గత సీసీ రోడ్లకు, కూసుమంచిలో అంతర్గత సీసీ రోడ్లకు, బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కూసుమంచి మండల కేంద్రంలో మంజూరైన జూనియర్ ప్రభుత్వ కళాశాల స్థలాన్ని పరిశీలించి వీలైనంత త్వరగా భవన నిర్మాణ పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ.... ఇందిరమ్మ రాజ్యంలో గతపాలకుల సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత గృహ విద్యుత్ సరఫరా, రూ. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ పథకం పరిమితి రూ. 10 లక్షలకు పెంపు, గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపు, సన్న వడ్లకు క్వింటాల్ రూ. 500 రూపాయల బోనస్, గడిచిన ఉగాది నుండి రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం రైతులకు పెట్టుబడి క్రింద రూ. 10 వేల రూపాయలు అందిస్తే, ఇందిరమ్మ ప్రభుత్వం రూ. 12 వేల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన భారీ అప్పులను చెల్లిస్తూ పేదల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, అర్హులందరికీ దశల వారీగా తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు అందుతుందని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా, నియోజకవర్గ, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ పాత్ అక్రమణలు తొలగింపు.. ట్రాఫిక్ అంతరాయం లేకుండా సహకారించాలి

- ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

నగరంలోని పలు కీలకమైన రహదారిలో ట్రాఫిక్ కు అంతరాయం, పాదచారులకు అసౌకర్యం కలిగించేలా ఫుట్ పాత్ లపై ఏర్పాటు చేసిన ఆక్రమణలను ట్రాఫిక్ పోలీసులు గురువారం తొలగించారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. కమన్ బజార్, కస్బాబజార్, పాత బస్టాండు రోడ్డులో.. కిలోమీటర్ల మేర... ఫుట్ పాత్ ల మీద చిరు వ్యాపారాలు, వ్యాపార సముదాయాలు, టిఫిన్ సెంటర్లు, టీ స్టాళ్లు, పండ్ల వ్యాపారాలు రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేస్తుండడంతో పాటు వాహనాలు పార్క్ చేస్తుండడంతో ప్రజలు, వాహనదారులకు ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు గుర్తించిన ట్రాఫిక్ పోలీసులు ఇటీవల వ్యాపారులకు పలు సూచనలు చేశామని తెలిపారు. నగరంలో పెరుగుతున్న రద్దీ దృష్టిలో పెట్టుకొని ప్రతి రోజు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి .. ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగిస్తామని తెలిపారు. ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా సజావుగా జరిగేలా స్థానిక వ్యాపారులు ట్రాఫిక్ పోలీసులకు సహకారించాలని సూచించారు.










# శిక్షణతోనే విజయ మార్గం

- ములుగు జిల్లాలో 51 మందికి ఉద్యోగ నియామక పత్రాలు పంపిణీ
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ త్రాగునీటి సరఫరా, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క

**ములుగు,తెలంగాణ ముచ్చట్లు:**

శిక్షణ పొందితే సాధించలేనిది ఏమీ లేదని, యువత తల్లిదండ్రులకు భారం కాకుండా, భరోసాగా ఉండాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ త్రాగునీటి సరఫరా, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ పేర్కొన్నారు. జిల్లాలో శిక్షణ పొందిన నిరుద్యోగులలో ఉద్యోగాలకు ఎంపికైన 51 మందికి గురువారం నియామక పత్రాలు అందజేశారు.

జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, కృషితో కూడిన శిక్షణను పొందితే ప్రతిభ పెరుగుతుందని, తక్కువ వేతనం ఉన్నా మొదటిసారిగా వచ్చిన అవకాశాన్ని వదులుకోకుండా అనుభవాన్ని పెంచుకుంటూ మెరుగైన అవకాశాల కోసం నిరంతరం ప్రయత్నించాలన్నారు. జిల్లాలో కొన్నిరోజులుగా కొన్ని సంస్థలు స్థాపించబడిన నేపథ్యంలో, మరిన్ని సంస్థలు రావడానికి తగిన పర్యావరణం కల్పించేందుకు ప్రభుత్వంతో కలిసి పని చేస్తామన్నారు.

ఈ నైపుణ్య శిక్షణ కార్యక్రమం ఆరు నెలల క్రితం ప్రారంభమైందని, శిక్షణ పొందిన వంద మందిలో 51 మందికి ఉద్యోగాలు లభించాయని చెప్పారు. అదే విధంగా, శిక్షణ కేంద్ర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఒక సంస్థ మూడు మందికి ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే నాలుగు దశలుగా నలభై సంస్థలు జిల్లాలో పర్యటించగా, వాటిలో పది సంస్థలు పది గ్రామాలను దత్తత తీసుకుని అభివృద్ధికి తోడ్పడుతున్నాయని పేర్కొన్నారు. గురువారం పదహారు సంస్థలు పాల్గొన్నాయని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, చిన్న ఉద్యోగమని తక్కువగా చూసకుండా ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలని యువతకు సూచించారు. కృషి చేస్తే సంస్థలు వృద్ధి చెందతాయని, అందులో పనిచేసే ఉద్యోగులకు వేతనాలు కూడా పెరుగుతాయని చెప్పారు. మంత్రి అనసూయ పలు పరిశ్రమలు జిల్లాకు తీసుకురావడంలో విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. త్వరలో ఒక నూనె తయారీ కేంద్రం ప్రారంభం కానుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నైపుణ్య కేంద్ర ప్రధానులు, ప్రాంతీయ సమన్వయ కర్తలు, సంస్థల ప్రతినిధులు, ఉద్యోగ అవకాశాలు పొందిన యువత, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్న కాంగ్రెస్ అభిమానులు!

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం ఉదయం ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి,రాహుల్ గాంధీ కి శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ, మీ పట్టుదల,ఓపిక ఎంతో మందికి స్ఫూర్తిని ఇచ్చిందన్నారు.మీ నిజాయితీ కలిగిన కృషితో ప్రజలకు సేవ చేస్తూ,మీకు మంచి ఆరోగ్యం,సంతోషం,విజయాలను సమృద్ధిగా ఇవ్వాలని అన్నారు, తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఉచిత హామీలను నెరవేర్చా మన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, 200. యూనిట్లు వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే వంట గ్యాస్,10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ పెంచామని రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ నాయకత్వం మరింత బలంగా బలపరిచి రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేయడమే మా లక్ష్యమని అన్నారు.

ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు,శివా వేణు, పట్టణ కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు,ఎన్ఎస్ యుఐ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయుకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రి మంచం పై నుంచే ప్రజల సేవలో పల్లా రాజేశ్వర్ రెడ్డి

## ప్రశంశల జల్లు కురుపిస్తున్న జనగాం నియోజకవర్గ ప్రజలు

## సంక్షేమ పథకాల ఫైళ్లపై సంతకాలు చేసిన జనగాం ఎమ్మెల్యే పల్లా



**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

శారీరక నలికలు తోన్న సమయంలోనూ ప్రజాప్రయోజనాల కోసం కృషి కొనసాగించడం నాయకత్వానికి నిజమైన నిర్వచనమని జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మరోసారి చాటిచెప్పారు.

ప్రస్తుతం సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన, గురువారం ఆసుపత్రి పడకపై నుంచే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధికి సంబంధించిన దరఖాస్తులపై స్వయంగా సంతకాలు చేశారు.

పదవి గౌరవానికి కాదు, బాధ్యతకు ప్రతీకగా భావించే వారి నిబద్ధతకు ఇది ప్రతీకగా నిలిచింది. ప్రజల శ్రేయస్సు కోసం ఎప్పుడూ ముందుండే డాక్టర్ పల్లా ఈ చర్యతో ప్రజల మనసులు గెలుచుకున్నారు.

అయన ఆరోగ్యానికి విశ్రాంతి అవసరమైన వేళ, ప్రజల అర్జెంటు అవసరాలను ముందుగా పరిగణలోకి తీసుకొని వ్యవస్థను ఆపకుండా కొనసాగించడం ప్రజాప్రాతినిధ్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.

# జిల్లా రైతుల ఖాతాల్లో రూ.126.80 కోట్ల రైతు భరోసా

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

జిల్లాకు చెందిన 135765 మంది రైతుల ఖాతాల్లో రూ.126.80 కోట్లు రైతు భరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం నేరుగా జమ చేసిందని జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ తెలిపారు. వానాకాలం పంటల సాగు కోసం రైతులకు పెట్టుబడి సహాయంగా ఈ నిధులను మంజూరు చేసినట్టు చెప్పారు. జిల్లాలోని 14 మండలాలకు చెందిన రైతులు ఈ ప్రయోజనం పొందారని తెలిపారు. సాగు ప్రారంభానికి ముందే రైతులకు మద్దతుగా నిధులు అందించడమే లక్ష్యంగా ఈ పథకం అమలవుతోందని అన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించుకోవాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రభుత్వం మొదటి విడతలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు వెంటనే ప్రారంభించుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇంటికి అధికారులతో కలిసి కలెక్టర్ భూమి పూజ చేశారు. మొదటి విడతలో ప్రభుత్వ మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ సీతారాం, పెద్దమందడి తాసిల్దార్ సరస్వతి, ఎంపీడీవో మోహన్ రాజ్,ఎంపీవో పుష్ప, ఆర్ ఐ గణేష్, పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్, మాజీ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, మల్లికార్జున్ , సి వెంకటయ్య,వడ్డే శేఖర్, దిండు రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, గుండెల ఆంజనేయులు, రామచంద్రయ్య, ఎండి సాదిక్,పట్నం సత్యాన్న,కావాలి వెంకటయ్య, శశివర్ధన్ రెడ్డి, రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన మువ్వా!

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

సత్తుపల్లి మండలం,బేతుపల్లి గ్రామానికి చెందిన టిడిపి పార్టీ కార్యకర్త పాకలపాటి సీతారామచంద్రరావు గుండెపోటుతో మృతి చెందగా గురువారం నాడు దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,వారి కుటుంబాన్ని పరామర్శించిన టీజిఐడిసి ఛైర్మెన్ మువ్వా విజయబాబు.

ఈ కార్యక్రమంలో తోటి విద్యార్థులు ప్రభు కుమార్,శరత్,వెంకటేశ్వర రావు ,సర్వేశ్వర రావు,నాగబాబు మరియు కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



శుక్రవారం-20- జూన్ 2025

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## వెల్టూర్ ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఘనంగా నిర్వహించారు. రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. దేశ ప్రజల ఐక్యత కోసం రాహుల్ గాంధీ జోడోయాత్ర ద్వారా ఎంతో కృషి చేశారని, బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకొని పార్లమెంటులో ప్రజల పక్షాన నిలిచిన గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. రాహుల్ గాంధీ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్, మాజీ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు డీలర్ విజయ్ కుమార్, జగత్ రెడ్డి, వడ్డే శేఖర్, రవీందర్, చందు రెడ్డి, ఎండి సాదిక్, మహేష్ రెడ్డి, కుమ్మరి కొండన్న, రామచంద్రయ్య, పట్నం సత్యన్నా, మిల్లర్ రాజు, గుండెల ఆంజనేయులు, మల్లికార్జున్, మల్లయ్య, నాగరాజు గౌడ్, వెంకటయ్య, తిరుపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు భవిష్యత్తు

- **వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు భవిష్యత్తు ఉంటుందని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం పెద్దమందడి మండలం వెల్టూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు భవిష్యత్తు ఉంటుందని, ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతుందని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు దుస్తులు, నోట్ బుక్కులు పంపిణీ చేశారు. ముందుగా ఎంఈఓ బాణం విష్ణు, గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ బాణం విష్ణు, పెద్దమందడి తాసిల్దార్ సరస్వతి, డిపిఆర్ఓ సీతారాం, ఎంపీడీవో మోహన్ రాజ్, ఎంపీఓ పుష్ప, ఆర్ ఐ గణేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు ప్రేమ సాగర్, మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, పంచాయతి కార్యదర్శి వెంకటస్వామి, మల్లికార్జున్, గుండెల ఆంజనేయులు, వడ్డే శేఖర్, సి వెంకటయ్య, దిండు రవీందర్, మిల్లర్ రాజు, శ్రీనివాసరెడ్డి, రామచంద్రయ్య, పట్నం సత్తన్న, శశివర్ధన్ రెడ్డి, రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## తెలంగాణ బీసీ ప్రజా సంఘం వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా తురాయి రజిని

**వరంగల్,తెలంగాణ ముచ్చట్లు:**

వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు తురాయి రజిని తెలంగాణ బీసీ ప్రజా సంఘం వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు నాయిని భరత్ ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి రజిని అహర్నిశలు కృషి చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో బీసీ సమాజ హక్కుల కోసం ధైర్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

పదవి బాధ్యతలు స్వీకరించిన తురాయి రజిని మాట్లాడుతూ, తనపై నమ్మకంతో మహిళా అధ్యక్ష పదవిని కేటాయించిన నాయిని భరత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ కులాల అభివృద్ధే తన ప్రధాన ధ్యేయంగా ఉంటుందని, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని వెల్లడించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా ఇన్‌చార్జి డా. పద్మజా దేవి, రాష్ట్ర మహిళా కన్వీనర్ గుంటి స్వప్న, రాష్ట్ర కార్యదర్శి చిత్తారి రజిత సహా పలువురు రాష్ట్ర, జిల్లా నేతలు ఆమెకు అభినందనలు తెలిపారు.

# విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

- **క్రీడల్లో గెలుపోటములు సహజం**
- **పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ త్రాగునీటి సరఫరా, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క**

**ములుగు,తెలంగాణ ముచ్చట్లు:**





విద్యతోపాటు క్రీడల్లో ప్రతిభను మెరుగుపరచుకోవాలని, గెలుపోటములు సహజమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ త్రాగునీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ అన్నారు. గెలిచిన వారు ఉప్పొంగిపోకూడదని, ఓడిన వారు మానిసద్దుకోవద్దని సూచించారు. క్రీడా నైపుణ్యాన్ని నిత్యం మెరుగుపరుచుకుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

జిల్లా కేంద్రంలోని నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో తాడ్వాయి, రంగాపూర్, ఏటూరు నాగారం, మంగపేట, లక్ష్మీపురం, జవహర్ నగర్, చిన్నగుంటూరు పల్లి, బండారుపల్లి గ్రామాలకు చెందిన క్రీడాకారులకు మంత్రి అనసూయ, తెలంగాణ రాష్ట్ర క్రీడా సంస్థాధ్యక్షుడు శివసేన రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర్, గ్రంథాలయ సంస్థాధ్యక్షుడు రవిచందర్ తదితరులు క్రికెట్ సాధన సామగ్రి, పోటీల్లో గెలిచిన క్రీడాకారులకు గుర్తింపుల పత్రాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి అనసూయ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చదువుతో పాటు క్రీడల్లో భాగస్వామ్యం అనివార్యమని, వేసవి కాలాల్లో నిర్వర్తించే శిక్షణా శిబిరాలు పిల్లల్లో నైపుణ్యాన్ని వెలికితీసే వేదికలుగా మారాలని చెప్పారు. ప్రతి విద్యార్థి రోజూ నడక, పరుగు, వ్యాయామం చేయాలని, శారీరకంగా ధృడంగా ఉండాలన్నారు. ఎండ, వాన తట్టుకునేలా ఎదిగితేనే ఆరోగ్యంగా జీవించగలమన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా సంస్థాధ్యక్షుడు శివసేన రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ములుగు జిల్లాకు ప్రత్యేకంగా క్రీడా పాఠశాల మంజూరు చేశారని తెలిపారు. గ్రామీణ ప్రతిభావంతుల్ని గుర్తించి ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో త్వరలో రాష్ట్ర స్థాయి ముఖ్యమంత్రి కప్ పోటీలు నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అధికారి సర్దార్ సింగ్, లావణ్య కుమారి, కోచ్ పైడిమల్ల సందీప్, శిక్షకులు సతీష్, కుమార్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘట్టమ్మ దేవాలయం వద్ద ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

- **దేశం గర్వించే నాయకుడు రాహులు గాంధీ**
- **దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం**
- **రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ములుగు గట్టమ్మ వద్ద కార్యకర్తలతో కలిసి మంత్రి సీతక్క పూజలు**
- **పూజల అనంతరం పెద్ద ఎత్తున గట్టమ్మ అమ్మవారి దగ్గర నుండి ఇంచెర్ల వరకు సాగిన బైక్ ర్యాలీ**

**ములుగు,తెలంగాణ ముచ్చట్లు:**





కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని ములుగు జిల్లాలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ములుగు గట్టమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున బైకుల ర్యాలీ గట్టమ్మ ఆలయం నుంచి ఇంచెర్ల వరకు సాగింది. ఇంచెర్ల గ్రామంలోని గార్డెన్ ప్రాంగణంలో కార్యకర్తల మధ్య రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబానికి చెందిన వారే రాహుల్ గాంధీ అని, భారత ప్రజలను ఏకం చేయడానికి భారత్ జోడో పాదయాత్ర చేపట్టారన్నారు.

ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థాధ్యక్షుడు బానోత్ రవి చందర్, యువజన కాంగ్రెస్ నాయకుడు సూర్య, రాష్ట్ర క్రీడా సంస్థాధ్యక్షుడు శివసేన రెడ్డి, సోషల్ మాధ్యమ విభాగం సమన్వయకర్త సామ రామ్మోహన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర సమన్వయకర్త జలీల్, నాయకులు కైలాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లాడి రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.జిల్లా, బ్లాక్, మండల, గ్రామ స్థాయి యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.





# మహిళా సంఘాల బలోపేతమే ప్రభుత్వ ధ్యేయం

- **పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి, గ్రామీణ త్రాగునీటి సరఫరా, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క**

**ములుగు,తెలంగాణ ముచ్చట్లు:**

మహిళల ఆర్థిక స్వావలంబనకు దోహదపడేలా మహిళా సంఘాలను బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ త్రాగునీటి సరఫరా, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి అనసూయ అన్నారు.

ములుగు జిల్లా జగ్గన్నపేట గ్రామంలోని ఆశ్రమ జూనియర్ కళాశాల ప్రాంగణంలో గురువారం నిర్వహించిన కుట్టుమిషన్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, శిక్షణ పూర్తి చేసిన మహిళలకు కుట్టుమిషన్లు, ధ్రువపత్రాలను జిల్లా కలెక్టర్ దివాకర్, గ్రంథాలయ సంస్థాధ్యక్షుడు బానోత్ రవిచందర్ తో కలిసి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధికి దూరంగా ఉన్న మహిళలకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించాలన్న దృక్కోణంతో ఈ శిక్షణ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పాఠశాలల యూనిఫారమ్‌ల తయారీ బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించడం ద్వారా వారికి దాదాపు 30 కోట్ల లాభం లభించినట్లు చెప్పారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ఒప్పందాలు కొనసాగించనున్నట్లు తెలిపారు.

15 నుండి 60 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతి మహిళా తప్పకుండా మహిళా సంఘాల్లో చేరాలని, ప్రభుత్వం వారి అభివృద్ధికి పలు చర్యలు చేపడుతోందని వివరించారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోలు పంపులు, శక్తి భోజనశాలలు, బస్సులు, సౌర విద్యుత్ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, శిక్షణతో పాటు ఉపాధి కల్పించడం ద్వారా మాత్రమే ఈ కార్యక్రమాలు విజయవంతం అవుతాయని, ఇప్పటికే మూడు సంస్థలతో మాట్లాడి శిక్షణ పొందిన మహిళలకు నెలవారీ ఆదాయం వచ్చేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

జిల్లా సంక్షేమాధికారి తుల రవి మాట్లాడుతూ, మంత్రి చొరవతో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో గత నెల రోజులుగా 175 మంది మహిళలకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.

డేటాప్రో సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ, ఈ భారీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించే అవకాశం కల్పించినందుకు మంత్రికి, కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తొలి విడతగా 75 కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ఇదే కార్యక్రమంలో అమ్మమాట - అంగన్వాడీ బాట కార్యక్రమం లో భాగంగా అంగన్వాడీ కేంద్రానికి చెందిన చిన్నారులతో అక్షరాభ్యాసం నిర్వహించారు. చిన్నారుల ఉత్సాహాన్ని చూసిన మంత్రి సిబ్బందిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి తుల రవి, పోలీసు అధికారులు, ఆదివాసి సంక్షేమ శాఖ అధికారులు, ప్రాజెక్టు అధికారి, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, డేటాప్రో సంస్థ ప్రతినిధులు, శిక్షణలో పాల్గొన్న మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పరిజ్ఞానంతో విద్యాబోధనకు ప్రభుత్వం కృషి

- **బండారుపల్లిలో మోడల్ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం**
- **పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ త్రాగునీటి సరఫరా, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క**

**ములుగు,తెలంగాణ ముచ్చట్లు:**



విద్యార్థులు చదువుతోపాటు నైతిక విలువలు, సాంకేతిక నైపుణ్యాలు నేర్చుకొని సమగ్ర అభివృద్ధి చెందాలని, నూతన పరిజ్ఞానంతో విద్యాబోధనను అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ త్రాగునీటి సరఫరా, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి అనసూయ తెలిపారు.గురువారం ములుగు జిల్లా బండారుపల్లిలోని ప్రథమ మోడల్ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర, గ్రంథాలయ సంస్థాధ్యక్షుడు బానోత్ రవిచందర్ కలిసి ప్రారంభించారు. ఈ ల్యాబ్‌లో పదికి పైగా కంప్యూటర్లను ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత సంవత్సరం పలు సంస్థల సహకారంతో విద్యార్థులకు సాంకేతిక విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా ఇతర అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో విద్యార్థులతో పోటీపడే స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థికి కంప్యూటర్, భాషా నైపుణ్యాలు ఎంతో అవసరమని స్పష్టం చేశారు. త్వరలో మరిన్ని పాఠశాలల్లో కూడా కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటవుతాయన్నారు.

కలెక్టర్ దివాకర మాట్లాడుతూ, మంత్రి చొరవతో ములుగు జిల్లా పాఠశాలలకు అవసరమైన సాంకేతిక వనరులు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. విద్యార్థులు ఒదిగిన వైఖరితో, ఇతరులకు ఆదర్శంగా నిలిచేలా అభివృద్ధి చెందాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యతోపాటు విద్యార్థులలో మానవీయ విలువలు పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు.




# ప్రజాభవన్‌లో ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు

**పారిశుద్ధ్య కార్మికులతో కలిసి రాహుల్ జన్మదిన వేడుకలు జరుపుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా ఖైరతాబాద్ మండలానికి చెందిన మహానగర పౌరసమితి పారిశుద్ధ్య కార్మికులతో కలిసి జన్మదినాన్ని గుర్తించడంతో వేడుకలకు ప్రత్యేకత చేకూరింది.

పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కేక్ కట్ చేశారు. అనంతరం కార్మికులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. భోజనానంతరం కార్మికులు రాహుల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, నానమ్మ ఇందిరా, తండ్రి రాజీవ్ లా దేశానికి ప్రధానిగా సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఇతర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## టిడబ్ల్యూజెఏ రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన భానోత్ వెంకట్ నాయక్‌ను జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సన్మానించారు. హైదరాబాద్‌లోని ఆమె క్యాంప్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం, శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలోని ట్రైబల్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, వృత్తి పరమైన ఇబ్బందులు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఐటీడీఏ పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు రుణాలు, ఇతర సదుపాయాలు కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో టిడబ్ల్యూజెఏ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ నాయక్, మేడ్చల్ జిల్లా ప్రతినిధులు శ్రీకాంత్, రామ్ కుమార్, రాంపల్లి నరసింహ, లావుడియా రాజు నాయక్, హైదరాబాద్‌కు చెందిన జర్నలిస్టు నాయకులు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వేలేరు మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**వేలేరు,తెలంగాణ ముచ్చట్లు:**

స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి మండలంలో విస్తృతంగా పర్యటించారు. శాలపల్లి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించి, అధికారులతో కలిసి లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పారిశ్రామిక అవసరాల కోసం పీచర గ్రామంలో నిర్మాణంలో ఉన్న 132/33 కేవి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను పరిశీలించిన ఆయన, ఆగస్టు నెల లోపే పనులు పూర్తిచేయాలంటూ అధికారులను ఆదేశించారు.

అనంతరం వాయులకుంట తండాలో పర్యటించిన ఎమ్మెల్యే, గ్రామస్థుల సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదే గ్రామంలో సీసీ రోడ్లను ప్రారంభించారు. పీచర గ్రామంలో ఇంకా ఇండ్ల లబ్ధి పొందని పేదలకు కొత్తగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఆయన వెల్లడించారు. అర్హులెవ్వరూ వదలబడరని భరోసా ఇచ్చారు. గుండ్లసాగర్ గ్రామంలో మాజీ ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి తండ్రి దశదిన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే, నివాళులు అర్పించారు.



## పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి...

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలోని పల్లె దవాఖానా, అంగన్వాడీ సెంటర్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న వైద్య సేవలు, పల్లె దవాఖానలో ఔషధ వివరాలను అడిగి తెలుసుకొని, పల్లె దవాఖానాలో బీపి చెక్ చేయించుకున్నారు. తనిఖీ సమయంలో ఏ.ఎన్.ఎం. సెలవులో ఉన్నారని ఆశాలు చెప్పగా, సెలవు విషయం డి.ఎం.హెచ్.ఓ.కు




ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలకు టీకాలను సకాలంలో అందించాలని సూచించారు. దవాఖానాలో ఉన్న మందుల నిల్వలను పరిశీలించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ఏదులాపురం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పిల్లల అటెండెన్స్, స్టాఫ్ వివరాలను అడిగి తెలుసుకొని పిల్లలకు అందించే గుడ్లు, బాలామృతం స్టాక్ వివరాలను పరిశీలించారు. కోడి గుడ్లు నాణ్యత పరిశీలించి స్టాక్ తీసుకోవాలని అన్నారు. పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని అన్నారు. పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీ సమయంలో ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, పల్లె దవాఖాన ఆశాలు సి.హెచ్. జానమ్మ, వి .కళావతి, అంగన్వాడీ టీచర్ ఎం. దుర్గమ్మ, ఆయా తిరుపతమ్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ శ్రామికుడు రాహుల్ గాంధీ

- **జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్**
- **డిసిసి లో ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో లోక్ సభ పక్షనేత ఏ ఐ సి సి అగ్రనేత రాహుల్ గాంధీ కి 55 వ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు,బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు , జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘ అద్యక్షులు, నగర కాంగ్రెస్ కమిటి అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, మరియు శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచినారు.

ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.......

దేశం కోసం తన నానమ్మ ని పోగొట్టుకున్నాడని కానీ ఆ నానమ్మ నుండి వొచ్చిన మొండి




పట్టుదలని పోగొట్టుకోలేదు అని అన్నారు. దేశం కోసం అత్యున్నత పదవిని త్యాగం చేసిన అమ్మకి కొడుకుగా తమని ద్వేషించిన వాళ్ళని సైతం ప్రేమించాడాని కానీ తన ప్రజల మీద ప్రేమని మాత్రం ఎప్పుడూ వొదులుకోలేదు అని తెలిపారు.

మనుషులందర్నీ ఒకేలా ప్రేమించే మంచి మనసుని కొంతమంది ఎంత నిందించినా, ఎంత ద్వేషించినా చిరునవ్వుతో భరించాడు కానీ ప్రేమించటం మాత్రం మానుకోలేదన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా, ఐఎన్ టి యు సి, యూత్ కాంగ్రెస్,సేవాదళ్, మైనారిటీ, ఓబీసీ సెల్ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, కొత్తా సీతారాములు, వేజండ్ల సాయికుమార్, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్,మిక్కిలినేని నరేంద్ర,కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్,చామకూరి వెంకటనారాయణ, మలీదు వేంకటేశ్వరరావు, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెగ్రిపోతుల అంజనీ కుమార్,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, నగర కాంగ్రెస్ కమిటి అనుబంధ సంఘాల అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నరాల నరేష్,షేక్ అబ్బాస్ భేగ్, దేవత్ శంకర్ నాయక్, కన్నం ప్రసన్న కృష్ణ,నగర కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ,సంపటం నరసింహారావు,షేక్ జానిమియా,యూసఫ్, జాకీర్ హుస్సేన్, నాళం సతీష్, బోడ శ్రావణ్, రజ్జీ, కాళంగి కనకరాజు, బీరెడ్డి రమేష్,కొలికపొంగు రమేష్ ,మహమూద్, బొమ్మ ఉదయ్, నూకారపు వేంకటేశ్వరరావు,గడ్డం వెంకటయ్య, షేక్ పాషా, జాని, జి వి వి ఎల్ నరసింహారావు,ముజాహిద్దీన్,నారపోగు సుదర్శన్, భూక్యా సురేష్ నాయక్, జగదీష్, పర్వత శ్రీనివాస్,హరినాథ్, కమతం రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, గంగిశెట్టి శ్రీనివాస్, బెజ్జం గంగాధర్, అల్లే సాయికిరణ్,దండా ప్రసాద్, బిక్షపతి రాథోడ్, కలిమెల భద్రం,ఫరీద్ ఖాద్రి,సక్రూ,ఊరుకొండ చంద్రిక,అన్నపూర్ణ,ప్రతిభారెడ్డి, లక్ష్మీ, సుగుణ,కిరణ్, రమాదేవి , అభిరామ్ , రమణ, సందీప్ తదితర నాయకులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

జిల్లా కలెక్టరేట్ లోని పలు శాఖల కార్యాలయాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆమె, పరిపాలన విభాగం, డీ, ఇ విభాగాలు, ఎన్నికల విభాగం, చిన్న సమావేశ మందిరం, ఇందిరా మహిళా శక్తి భోజనశాల, బాల సంరక్షణ కేంద్రం, పత్రాల గదిని సందర్శించారు. అలాగే సాంకేతిక విభాగాలైన సమాచార సాంకేతిక కేంద్రం, దృశ్య సమావేశ మందిరాన్ని కూడా తనిఖీ చేశారు.

ప్రతి విభాగంలో జరుగుతున్న పనితీరును సమీక్షించిన కలెక్టర్, అక్కడి అధికారులతో ముఖాముఖి చర్చలు జరిపారు. పలు అంశాలపై సమాచారం తీసుకొని, తగిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా ఆదాయ శాఖ అధికారి గణేష్, కార్యాలయ పరిపాలన అధికారి గౌరీ శంకర్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళా హత్య కేసును చేదించిన పెద్దమందడి పోలీసులు

- **24 గంటల్లోనే హత్య కేసును చేదించి నిందితుడు కురుమూర్తి రిమాండ్**
- **హత్య కేసు చేదించిన పోలీసు బృందాన్ని అభినందించిన వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం గట్ల ఖానాపూర్ గ్రామానికి చెందిన రేణుక మంగళవారం దారుణ హత్యకు గురి అయింది.మహిళ హత్య జరిగిన 24 గంటల్లోనే హత్య కేసును పెద్దమందడి పోలీసులు చేదించారు. గురువారం పెద్దమందడి పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వర రావు మహిళా హత్యకు సంబంధించి వివరాలను వెల్లడించారు.పెద్దమందడి మండలం గట్లా ఖానాపూర్ గ్రామానికి చెందిన దళిత మహిళ ఇంటివెనికి రేణుక(50) అనే మహిళ, అత్యాచారం & హత్య కు సంబంధించిన నేరాన్ని పరిశీలించుటకు స్థానిక ఎస్సై శివ కుమార్ యాదవ్, గ్రామానికి వెళ్లి విచారణలో, పై అధికారులకు సమాచారం ఇవ్వగా, వారు ప్రత్యేక బృందంతో సంఘటన స్థలాన్ని సందర్శించిన డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీ.ఐ రాంబాబు, క్లూస్ టీం మరియు, డాగ్ స్క్వాడ్ సంఘటన స్థలంలో సాక్ష్యాలు సేకరించారు. గ్రామస్తులు తెలిపిన సమాచారం మేరకు, గ్రామానికి చెందినటువంటి సాకలి కురుమూర్తిని అరెస్టు చేయడం జరిగింది. విచారణలో భాగంగా తానే హత్య చేశాను అని ఒప్పుకోవడంతో.. గురువారం రోజు నిందితున్ని విలేకరుల సమావేశంలో ప్రవేశపెట్టి, రిమాండ్ కు తరలించడం జరిగింది. రేణుక హత్యపై దర్యాప్తు చేయగా గ్రామానికి చెందిన చాకలి కురుమూర్తి(42) అనే అనుమానితుని, బుధవారం విచారించగా ముద్దాయి మహిళపై అత్యాచారం & మర్డర్ నేరాన్ని అంగీకరించినందున, నిందితునిపై క్రైమ్ నెంబర్ 79/25, ఎస్సీ ఎస్టీ ఆక్ట్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసు పరిశోధనలో విచారణలో శిక్షణ ఎస్ఐలు, హిమబిందు, దివ్య నరేష్, వేణుగోపాల్, చాకచక్యంగా వ్యవహరించడం పై డీఎస్పీ, సిఐ & ఎస్ఐ ని అభినందించారు. ఈ కేసులు చాకచక్యంగా వ్యవహరించిన పెద్దమందడి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్స్ ఎస్. భూపాల్ యాదవ్, రాకేష్, కానిస్టేబుల్స్ రివార్డుకు అర్హులయ్యారని డీఎస్పీ వెంకటేశ్వరరావు అభినందించారు. అలాగే రివార్డుకు ఎన్నికైన కానిస్టేబుల్స్ వెంటనే జిల్లా ఎస్పీ కి సిఫారసు చేయాలని డీఎస్పీ ఆదేశించడం జరిగింది.



## బోనకల్లు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

బోనకల్లు పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాదరావు సందర్శించారు. గురువారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఆయన పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, విచారణలో వున్న కేసులు, చార్జిషీట్, ఫంక్షనల్ వర్టికల్స్, 5s అమలు, హెచ్ ఆర్ ఎం ఎస్, జనరల్ డైరీ రికార్డులు, కేసుల్లో వున్న వాహనాలను పరిశీలించారు. రిసెప్షన్ , పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు తదితర అంశాలను పరిశీలించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సరిహద్దుల నుండి అక్రమ రవాణా ను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో సిట్ దూకుడు

(మొదటి పేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో ఆయనకు ఇచ్చిన రిలీఫ్ రద్దు చేయాలని కోరనున్నట్లు సమాచారం. మరో వైపు ప్రభాకర్‌రావును కస్టోడియల్ విచారణ చేసేందుకు నాంపల్లి కోర్టులో పిటిషన్ వేసే అవకాశం ఉంది.

ఇప్పటికే మూడుసార్లు ప్రభాకర్‌రావుని విచారించిన పోలీసులు.. నాలుగోసారి కూడా విచారిస్తున్నారు. పలువురు సీనియర్ అధికారుల పేర్లు చెప్పడంతో రివ్యూ కమిటీ సభ్యులను పోలీసులు విచారించారు. త్వరలో మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి స్టేట్‌మెంట్‌ను సైతం పోలీసులు సైతం రికార్డ్ చేయనున్నారు. నిందితుల విచారణతో పాటు సాక్షుల వాంగ్మూలాలు కూడా సిట్ అధికారులు సేకరిస్తున్నారు.

ఫోన్ ట్యాపింగ్ కోసం టెలికాం సర్వీసెస్‌కు పంపిన నంబర్లపై సిట్ ఆరా తీస్తోంది. సిట్ అధికారులు స్వయంగా వెళ్లి జితేందర్, అనిల్ నుంచి లిఖిత పూర్వకంగా వివరాలు తీసుకున్నట్లు సమాచారం. ప్రభాకర్‌రావు టీం మావోయిస్టు సానుభూతిపరులు అంటూ ఇచ్చిన ఫోన్ నెంబర్లు ట్యాపింగ్‌కు అనుమతి ఇవ్వడంపై స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు.

ఫోన్ ట్యాపింగ్‌కు ఐజీ లేదా ఆ పై స్థాయి ఆఫీసర్‌కే అధికారం ఉంది. పదవి విరమణ పొంది.. ఓఎస్డీగా ఉన్న ప్రభాకర్‌రావును ఫోన్ లీగల్ ఇంటర్‌సెప్షన్‌కు డిసిగ్నటెడ్ అథారిటీగా నియమించడంపై సిట్ ఆరా తీస్తోంది. డిసిగ్నేటెడ్ అథారిటీకి 7 రోజులు మాత్రమే అనుమానిత ఫోన్ నెంబర్లపై నిఘా పెట్టే అవకాశం.. గడువు ముగిసిన తర్వాత నిఘా పెట్టాలంటే రివ్యూ కమిటీ అనుమతి తప్పనిసరి.. కానీ ప్రభాకర్‌రావు ఇష్టం వచ్చినట్లు ట్యాపింగ్‌కు పాల్పడినట్లు సిట్ గుర్తించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావు, ప్రణీత్‌రావు స్టేట్‌మెంట్‌లు కీలకంగా మారాయి. డీజీపీ జితేందర్, మాజీ ఇంటలిజెన్స్ చీఫ్ అనిల్ ఇచ్చిన వివరాల ఆధారంగా ఇవాళ ప్రభాకర్ రావు సిట్ అధికారులు విచారిస్తున్నారు.





# మహిళ సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

- రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు
- మహిళా పక్షపాతి కాంగ్రెస్
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

మహిళల అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు తెలిపారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం మహిళల పట్ల చిన్నచూపు చూసేదని కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు తోడ్పాటు నిస్తుందని అన్నారు. ఆనాది నుండి కాంగ్రెస్ మహిళా సంక్షేమానికే ప్రాధాన్యత నిస్తుందని అన్నారు.అనంతరం జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంతో లో మహిళలు ధైర్యంగా ఆత్మగౌరవంతో బతకవచ్చని అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో మహిళలపై ఎన్నో దాడులు అవమానాలు చూసామని అన్నారు. మహిళా పేరు మీదనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నది ఏకైక కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. అనంతరం రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి, జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించినారు, అదే విధంగా ఖమ్మం నగరంలో మహిళా కాంగ్రెస్ కార్యకర్త




గుంటి భవాని ఇంటి దగ్గర సన్న బియ్యంతో అన్నం వండి తిన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు దుంపా రూప, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాను, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి కుమారి, కొత్తగూడెం భద్రాద్రి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న , దామా స్వరూప,బిక్కసాని స్వరూప, దేవత్ దివ్య, కొత్తపల్లి పుష్ప, ఊరుకొండ చంద్రిక,అన్నపూర్ణ, కె సుగుణ, సుగుణ, ప్రతిభారెడ్డి, లక్ష్మీ, నీలవేణి, రమాదేవి తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఇజ్రాయిల్-ఇరాన్ యుద్ధంపై అమెరికా పాత్రకు రష్యా గట్టి హెచ్చరిక

(మొదటి పేజీ తరువాయి)

ఇజ్రాయిల్‌ఇరాన్‌ల యుద్ధంలో అమెరికా సైనిక చర్యకు దిగితే అది ఎంతమాత్రం సమర్థనీయంగా కాదని రష్యా విదేశాంగా ప్రతినిధి మారియా జకారోవా స్పష్టం చేశారు. '


అమెరికాను ముందుగా హెచ్చరించే విషయం ఏంటంటే.. ' ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఇజ్రాయిల్‌ఇరాన్‌ల మధ్య జరుగుతున్న యుద్ధానికి అమెరికా దూరంగా ఉండటం మంచిది. ఒకవేళ అమెరికా సైనిక చర్యకు దిగితే అది దుస్సాహసమే అవుతుంది. ఈ యుద్ధంలో ప్రస్తుత పరిస్థితుల్లో అమెరికా సైనిక చర్యకు దిగడం అనేది చాలా ప్రమాదకరం. ఊహించని పరిణామాలకు దారి తీసే అవకాశం ఉంది. ఆ యోచనను పక్కన పెడితేనే మంచిది' అని ఆమె స్పష్టం చేశారు.

మరొకవైపు ఇరాన్‌లోని బుషెహర్ అణు విద్యుత్ ప్లాంట్‌పై ఇజ్రాయెల్ దాడి చెర్నోబిల్(1986లో ఉక్రెయిన్‌లో సంభవించిన ఒక పెద్ద అణు విపత్తే చెర్నోబిల్. అణు విద్యుత్ కేంద్రంలోని రియాక్టర్ పేలిపోయి, రేడియోధార్మిక పదార్థాలు గాలిలోకి విడుదలయ్యాయి. ఇది ప్రపంచంలోనే అత్యంత ఘోరమైన అణు ప్రమాదాలలో ఒకటిగా లెక్కించబడింది) తరహా విపత్తుకు దారితీయవచ్చని రష్యా అణుశక్తి కార్పొరేషన్ సైతం హెచ్చరించింది.

కాగా, ఇజ్రాయిల్‌ఇరాన్‌ల మధ్య యుద్ధం భీకర రూపాన్ని దాల్చింది. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులు ఇజ్రాయెల్‌లోని పలు నగరాల్లో బీభత్సం సృష్టించాయి. టెలీ అవీవ్, రామత్‌గాన్, హోలోన్, బెర్షిబా నగరాలపై ఇరాన్ విరుచుకుపడింది. దీంతో, భయానక వాతావరణం నెలకొంది. బీర్షెబాలోని సోరోకా ఆసుపత్రిపై ఇరాన్ దాడి చేయడంతో భవనం పూర్తిగా దెబ్బతింది. ఇజ్రాయిల్ దాడులతో ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థ చాలా వరకు ధ్వంసమైంది. ఎటు నుంచి ఇజ్రాయెల్ క్షిపణులు మీదొచ్చి పడతాయోనన్న భయాలు ఇరాన్ ప్రజల్లో కనిపిస్తోంది. చాలా నగరాలు నిశ్శబ్దంగా రోదిస్తున్నాయి. వలసదారులు తప్పితే ఇరాన్ నగరాల రోడ్లపై ఎవరూ కనిపించడం లేదు.

# వ్యవసాయాన్ని కబళిస్తున్న కార్పొరేట్ కంపెనీలు

(మొదటి పేజీ తరువాయి)



సరళీకరణ విధానాలతో రైతులకు అనేక సౌకర్యాలు అందుతాయని నాటి పాలకులు నమ్మబలికారని తెలిపారు. కానీ ఆ తర్వాత దేశంలో రైతులు ఆత్మహత్యలు పెరిగాయన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఎస్‌వీకే దొడ్డి కొమురయ్య హాల్‌లో అరిబండి ఫౌండేషన్, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో 'వ్యవసాయం రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు' అనే అంశంపై అరిబండి ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన సెమినార్‌లో విజూ కృష్ణన్ మాట్లాడారు. 30 ఏండ్లుగా సరళీకరణ విధానాలను అమలు చేయడం ద్వారా దేశంలో నాలుగున్నర లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో కౌలు రైతులు, కూలీలు, ఆదివాసీలు, మహిళా రైతులు ఉన్నారని గుర్తు చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామనీ, స్వామినాథన్ కమిటీ సిఫారులను అమలు చేస్తామంటూ హామీ ఇచ్చి మోసం చేసిందని విమర్శించారు.

పశ్చిమబెంగాల్, గుజరాత్ రాష్ట్రాల్లో అసలు ఆత్మహత్యలే లేవు అని చూపించడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. ఉపాధి కూలీలకు ఏడాదికి రెండు వందల రోజుల పని దినాలు కల్పించాలని కోరుతుంటే, ఆ చట్టానికి బడ్జెట్‌లో నిధులు తగ్గించిందన్నారు. మరోవైపు విద్యుత్ రంగాన్ని ప్రయివేటీకరించే క్రమంలో కరెంట్ మోటార్లకు మీటర్లు బిగించాలని బీజేపీ పట్టుబడుతున్నదని విమర్శించారు. ఒక్కొక్క మీటర్‌కు రూ. 8వేల నుంచి 12 వేల భారం రైతులపై పడుతున్నదని చెప్పారు. వేల కోట్ల ఆస్తులు కలిగి, లాభాల్లో ఉన్న చండీఘర్ విద్యుత్ రంగాన్ని గోయంక కంపెనీకి అప్పగించిందని గుర్తు చేశారు. దీంతో రైతులపై అదనపు భారం పడిరదన్నారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలు నిర్ణయించడంలో రైతులను తీవ్రంగా మోసం చేస్తున్నదని విమర్శించారు. ఉత్పత్తి ఖర్చును తగ్గించి చూపించి, మద్దతు ధరలు నిర్ణయించడం కార్పొరేట్ కంపెనీలకు మేలు చేస్తున్నదని విమర్శించారు.

రాష్ట్రంలో పత్తి సాగు 50 లక్షల ఎకరాల్లో పండుతున్నదనీ, మద్దతు ధరలు తక్కువగా నిర్ణయించడం వల్ల రైతులు ఏటా రూ.28వేల కోట్లు నష్టపోతున్నారని తెలిపారు. అందుకనుగుణంగానే కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చిందని గుర్తు చేశారు. వాటికి వ్యతిరేకంగా రైతు సంఘాల ఆధ్వర్యంలో 380 రోజులపాటు సమరశీల ఉద్యమం జరిగిందన్నారు.కేంద్రం దిగొచ్చి ఆ చట్టాలను రద్దు చేయడంతోపాటు రైతులకు క్షమాపణ చెప్పిందన్నారు. ఉద్యమంలో 736 మంది రైతులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మూడు చట్టాలను కలిపి నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానం పత్రాన్ని తీసుకొచ్చిందని విమర్శించారు. ధనిక దేశాల రైతులకు, ఇండియా రైతులకు సబ్సిడీలు ఇవ్వడంతో రైతుల మధ్య అసమానతలు పెరిగిపోతున్నాయన్నారు. అందుకే విదేశాల నుంచి దిగుమతులు పెరగడంతో మన పంటలకు అధిక ధరలు రావడం లేదని చెప్పారు. ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్‌తో రైతులకు తీవ్రమైన నష్టం జరుగుతున్నదని తెలిపారు. మలేషియా, థాయిలాండ్ దేశాల నుండి రబ్బర్ దిగుమతి కావడం వల్ల కేజీ రూ. 230 నుండి కేరళలో ఉత్పత్తి అవుతున్న రబ్బర్‌కు కేజీ రూ. 120 కు పడిపోయిందని అన్నారు. ట్కెర్ల ధరలు మాత్రం పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

కొండాలక్ష్మణ్‌బాపూజీ ఉద్యానవన విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ డి రాజిరెడ్డి మాట్లాడుతూ... వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటలు వేయాలని సూచించారు. వ్యవసాయం, పాడి పరిశ్రమ కలిపి చేసే చోట రైతు లాభాసాటిగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో మల్టిపుల్ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పత్తి, వరి సాగు చేయడం వల్ల రైతులకు నష్టాలు వస్తున్నాయన్నారు. దీంతోపాటు కోతులు, పందులు, నెమళ్లు పంటలను దెబ్బతీస్తున్నాయన్నారు. ఉద్యాన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పంజాబ్ ప్రభుత్వ కార్యదర్శి అరిబండి వేణు ప్రసాద్ (రిటైర్డ్) వ్యవసాయాన్ని చేయడం అంత సులువు కాదన్నారు. పంజాబ్‌లో 1100 ఫీట్లు నుంచి నీటిని తోడి వరి పండిస్తున్నారని తెలిపారు. దీంతో రైతులకు పెద్ద ప్రయోజనం లేదన్నారు. దీనికి కరెంట్ వినియోగం కూడా ఎక్కువ ఉందన్నారు. అందుకే పంజాబ్‌లో రైతుఆత్మహత్యలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయ సమగ్ర ప్రణాళిక లేదని విమర్శించారు. ప్రణాళిక లేకపోవడంతో రైతులు తమకు ఇష్టం వచ్చిన పంటలు సాగు చేస్తున్నారని తెలిపారు. దీని వల్ల పంట నష్టాలు వచ్చి రైతులు ఆత్మహత్యలు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు, సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, అరిబండి పౌండేషన్ కార్యదర్శి అరిబండి మనోహర్, కోశాధికారి అరిబండి అనిల్, సభ్యులు అమర్‌నాథ్, అరిబండి ప్రసాదరావు భార్య రత్నశ్రీ, ఆయన కోడళ్లు, బంధువులు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# బడి బాట ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చిన్నారెడ్డి

- ప్రభుత్వ పాఠశాల చిన్నారులకు అక్షరాభ్యాసం

హైదరాబాద్ (తెలంగాణ ముచ్చట్లు)

ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజుల పాటు నిర్వహించిన బడి బాట గురువారం ముగింపు కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ లోని చిలకలగూడ ప్రభుత్వ ప్రైమరీ ఆంగ్ల మీడియం స్కూల్ లో జరిగిన ఉత్సవంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జీ. చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రైమరీ స్కూల్ చిన్నారులతో చిన్నారెడ్డి అక్షరాభ్యాసం చేయించారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మత పెద్దలు కూడా హాజరై చిన్నారులకు ఆశీర్వధించారు. కన్నుల పండువగా ఈ కార్యక్రమం సాగింది.ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా శాఖను బలోపేతం చేయడంతోపాటు విద్యాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంకిత భావంతో విధులు నిర్వహిస్తే ఆయన పాఠశాల రూపురేఖలు మారిపోతాయని చిన్నారెడ్డి పేర్కొన్నారు. చిలకలగూడ ప్రైమరీ స్కూల్ హెచ్.ఎం. మల్లికార్జున్ రెడ్డి స్కూల్ కోసం చేస్తున్న కృషిని చిన్నారెడ్డి కొనియాడారు. మాతృ భాషతోపాటు ఆంగ్ల, హిందీ భాషల్లో విద్యార్థులకు విద్యా బోధన, భాషా పరిజ్ఞానం ఉండాలని, ఉపాధ్యాయులు అందు కోసం పాటు పడాలని చిన్నారెడ్డి సూచించారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడం, స్కూల్స్ తిరిగి తెరిచేలోపే యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలు అందించడం రేవంత్ రెడ్డి తీసుకున్న గొప్ప నిర్ణయాలని చిన్నారెడ్డి అన్నారు.విద్య ద్వారానే ఏదైనా సాధించవచ్చని, ప్రభుత్వ స్కూల్ లో చదువుకుని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్య ప్రకాష్, డిప్యూటీ డి. ఈ. వో. శ్రీధర్, ఎం ఈ వో మదన్ మోహన్ రెడ్డి, అమ్మ కమిటీ అధ్యక్షులు ప్రేమదేవి, తదితరులు పాల్గొన్నారు.



# అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా ప్రమాదంలో దెబ్బతిన్న బ్లాక్‌బాక్స్

- డేటాను విశ్లేషించేందుకు బ్లాక్‌బాక్స్‌ను విదేశాలకు పంపనున్నట్లు సంబంధిత అధికారులు

న్యూఢిల్లీ, (తెలంగాణ ముచ్చట్లు)

గతవారం అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో దాదాపు 270 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన యావత్తు దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఇక ఈ ఘటనపై అధికారులు విస్తృతంగా దర్యాప్తు చేస్తున్నారు. అయితే, దర్యాప్తులో కీలకమైన బ్లాక్‌బాక్స్ ప్రమాదంలో దెబ్బతిన్నట్లు తెలిసింది. దీంతో అందులోని డేటాను విశ్లేషించేందుకు బ్లాక్‌బాక్స్‌ను విదేశాలకు పంపనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిరచాయి.అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ ఏ171 విమానం గత గురువారం కూలిపోయిన విషయం తెలిసిందే. టేకాఫ్ అయిన నిమిషాల్లోనే రెసిడెంట్ డాక్టర్స్ హాస్టల్ భవనంపై కూలిపోయింది. ఇక ఈ ప్రమాదం జరిగిన దాదాపు 27 గంటల తర్వాత ఈ బ్లాక్‌బాక్సును విమానం కూలిన బిల్డింగ్‌పై గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.



ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు తెలుసుకునేందుకు ఈ బ్లాక్ బాక్స్ చాలా కీలకం. అయితే, ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో బ్లాక్‌బాక్స్ దెబ్బతిన్నట్లు తెలిసింది. దీంతో అందులోని డేటాను విశ్లేషించేందుకు దెబ్బతిన్న బ్లాక్‌బాక్స్‌ను విదేశాలకు పంపనున్నట్లు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. వాషింగ్టన్ డీసీలోని జాతీయ రవాణా భద్రతా బోర్డుకు పంపే అవకాశం ఉందని సదరు కథనాలు వెల్లడిరచాయి.సాధారణంగా విమానం తోక భాగంలో బ్లాక్‌బాక్స్‌ను అమర్చుతారు. ప్రమాదాల్లో పేలుడు ద్వారా ఉత్పన్నమయ్యే మంటల తట్టుకునేలా, 1100 డిగ్రీ సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత వద్ద గంటపాటు ఉన్నా ధ్వంసం కాకుండా వీటిని రూపొందిస్తారు. ప్రమాదానికి గల కారణం, ప్రమాదానికి ముందు ఏం జరిగింది.. తదితర సమాచారం అంతా ఈ బ్లాక్ బాక్సులో నిక్షిప్తమై ఉంటుంది. ఈ సమాచారం ద్వారా ప్రమాదానికి గల కారణాలను విశ్లేషిస్తారు. భవిష్యత్తు ప్రమాదాలను నిరోధించడానికి కూడా ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. అయితే, ఎయిర్ ఇండియా విమానం కూలని అనంతరం 1000 డిగ్రీల ఉష్ణోగ్రతతో మంటలు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదం ధాటికి బ్లాక్‌బాక్స్ దెబ్బతిన్నట్లు తెలుస్తోంది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# జుట్టు రాలిపోతుందా.? ఇలా చేస్తే సమస్య దూరం..



జుట్టు రాలడానికి చాల రకాల కారణాలు ఉన్నాయి. థైరాయిడ్, రక్తహీనత, పాలీసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ వంటి వ్యాధుల సంకేతంగా ఉండవచ్చు. మీ జుట్టు స్థితి మీ ఆరోగ్యాన్ని నిర్ణయిస్తుంది. మీ మానసిక, భావోద్వేగ స్థితిని కూడా తెలుపుతుంది. బట్టతల పురుషుల ఆత్మగౌరవాన్ని ప్రభావితం చేస్తుందని ఒక అధ్యయనం తెలిపింది. చాలా సందర్భాలలో, ఆందోళన, డిప్రెషన్ వంటి మానసిక రుగ్మతలు జుట్టు రాలడానికి కారణం అవుతుంది. జుట్టు సమస్యలకు రావడానికి గల కారణాలు: రక్తహీనత మరియు థైరాయిడ్ సమస్యలు. స్ట్రెయిటెనింగ్, పెర్మింగ్ మరియు కలరింగ్ వంటి జుట్టుకు రసాయన చికిత్స. రేడియేషన్ థెరపీ. క్రాష్ డైటింగ్. శుభ్రత లేకపోవడం. సుదీర్ఘమైన కోవిడ్ లక్షణాలు. జుట్టు సంరక్షణ కోసం తీసుకోవలసిన చర్యలు: తల చర్మం జుట్టు కుదుళ్లకు, జుట్టుకు మధ్య లింక్, చుండ్రు, ఇతర ఫంగల్ ఇన్ఫెక్షన్లపై శ్రద్ధ వహించాలి. పొడి స్కాల్ప్ చుండ్రుకు దారితీస్తుంది. అధికంగా జిడ్డుగల స్కాల్ప్ ఫంగల్ ఇన్ఫెక్షన్లకు అనుకూలమైన ప్రదేశంగా మారుతుంది. ఈ సమస్యల కారణంగా జుట్టు రాలుతుంది. చాలా మంది దీనిని జుట్టు రాలడం అని అనుకుంటారు. అయితే, ఈ రకమైన జుట్టు రాలే సమస్యను వైద్య పరిభాషలో టెలోజెన్ ఎఫ్లూవియం అంటారు. ఇది తాత్కాలిక దశ. ఇది ఆరు నుంచి 9 నెలల వరకు ఉంటుంది. జుట్టు రాలే సమస్య అంతకంటే ఎక్కువ కొనసాగితే వెంటనే వైద్యులను సంప్రదించాలి. జుట్టు రాలడానికి ఇతర కారణాలు: జుట్టు రాలడానికి స్కాల్ప్ ఎగ్జిమా, స్కాల్ప్ సోరియాసిస్ ప్రధాన కారణంగా చెపుబుతున్నారు నిపుణులు. స్కాల్ప్ సోరియాసిస్ నెత్తిమీద మందంగా, పొలుసులుగా, పెరిగిన పాచెస్‌గా ప్రారంభమవుతుంది. ఆ తరువాత చెవులు, మెడ, నుదిటి వరకు వ్యాపించవచ్చు. ఇది ఒక ఆటోఇమ్యూన్ వ్యాధి. ఇది శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ పొరపాటున మన శరీరంలోని ఆరోగ్యకరమైన కణాలపై దాడి చేసినప్పుడు ఏర్పడుతుంది. ఫలితంగా చర్మం పొరలుగా ఉంటుంది. స్కాల్ప్ ఎగ్జిమా వల్ల సమస్య పెరుగుతుంది: స్కాల్ప్ ఎగ్జిమా వల్ల చర్మంపై దురద, పొడి, ఎర్రబడిన చర్మం వస్తుంది. దీనికి సాధారణ కారణాలు మితిమీరిన షాంపూ వాడకం, రసాయనాలను ఎక్కువగా ఉపయోగించడం. ఇది తలపై చికాకు, వాపునకు దారితీస్తుంది. ఈ వ్యాధులకు చికిత్స చేయకపోతే.. శరీరంలోని వివిధ భాగాలకు వ్యాప్తి చెందుతాయి. ఒత్తైన, పట్టులాంటి జుట్టును మెయింటెయిన్ చేయడానికి స్కాల్ప్ హెల్త్ చాలా ముఖ్యం. జుట్టు మూలాలు ధృడంగా ఉంటే జుట్టు సమస్యలు దరిచేరవు. స్కాల్ప్‌ను శుభ్రంగా ఉంచుకోవడం మాత్రమే సరిపోదు, దానితోపాటు ఆరోగ్యంపై కూడా శ్రద్ధ తీసుకోవాలి. చాలా మంది జుట్టు సంరక్షణకు ఖరీదైన ఉత్పత్తులను ఉపయోగిస్తుంటారు. కానీ వాటిల్లో రకరకాల రసాయనాలను కూడా ఉంటాయి. ఫలితంగా జుట్టుకు మేలు బదులు కీడు ఎక్కువగా జరుగుతుంది. సాధారణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు: జుట్టును తేలికపాటి షాంపూతో కడగాలి. మృదువైన పళ్లు కలిగిని హెయిర్ బ్రష్ ఉపయోగించాలి. ఒత్తిడిని తగ్గించుకోవడానికి ధ్యానం చేయాలి. దీంతో సమస్య తగ్గుముఖం పడుతుంది.




# ప్రపంచంలోనే తొలిసారి.. ఆ ప్రాణాంతక వ్యాధికి మందు దొరికింది..

రక్తం క్యాన్సర్‌తో బాధపడుతున్న వేలాది మంది రోగులకు శుభవార్త! యూకేలో రక్తం క్యాన్సర్‌కు చికిత్స అందించడానికి ఒక నూతన, వినూత్న ఔషధాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ చికిత్సను 'ట్రోజన్ హార్స్' ఔషధం అని పిలుస్తున్నారు. క్యాన్సర్ కణాలను లోపలి నుంచే లక్ష్యంగా చేసుకుని నాశనం చేసే ఈ అద్భుతమైన చికిత్సను ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా ఇంగ్లండ్‌లోని నేషనల్ హెల్త్ సర్వీస్ (ఎన్‌హెచ్ఎస్) అందించనుంది. 'బెలాంటామ్యాబ్ మాఫోడోటిన్', దీనిని 'బ్లెనెప్' అని కూడా పిలుస్తారు, ఇది ఒక రకమైన 'టార్గెటెడ్ యాంటీబాడీ థెరపీ'. సాంప్రదాయ కీమోథెరపీకి భిన్నంగా, ఈ ఔషధం ఆరోగ్యకరమైన కణాలకు హాని కలిగించకుండా కేవలం క్యాన్సర్ కణాలను మాత్రమే గుర్తించి, వాటిలోకి ప్రవేశించి నాశనం చేస్తుంది. పురాతన ట్రోజన్ హార్స్ కథ మాదిరిగానే ఇది పనిచేస్తుంది. ఈ ఔషధం క్యాన్సర్ కణం ఉపరితలంపై ఉన్న ఒక నిర్దిష్ట ప్రోటీన్‌కు అంటుకుని, క్యాన్సర్ కణంలోకి 'దొంగతనంగా' ప్రవేశిస్తుంది. లోపలికి వెళ్ళిన తర్వాత, అది ఒక శక్తివంతమైన విషపూరిత పదార్థాన్ని విడుదల చేస్తుంది. ఇది చుట్టుపక్కల ఉన్న ఆరోగ్యకరమైన కణాలకు హాని కలిగించకుండా క్యాన్సర్ కణాన్ని లోపలి నుంచే చంపేస్తుంది. యూకేలోని ఎన్‌హెచ్ఎస్ ఏటా దాదాపు 1,500 మంది 'మల్టిపుల్ మైలోమా' రోగులకు ఈ చికిత్సను అందిస్తుంది. మల్టిపుల్ మైలోమా అనేది తీవ్రమైన రక్తం క్యాన్సర్. దీనికి ప్రస్తుతం చికిత్స లేదు. ఈ ఔషధాన్ని ఇతర క్యాన్సర్ మందులతో కలిపి ప్రతి మూడు వారాలకు ఒకసారి ఇంజెక్షన్ ద్వారా ఇస్తారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ హెల్త్ అండ్ కేర్ ఎక్సలెన్స్ ఈ ఔషధాన్ని ఆమోదించిన తర్వాత ఈ నిర్ణయం వెలువడిరది. ఈ ఆమోదం క్యాన్సర్ చికిత్సలో ఒక ముందడుగుగా పరిగణించబడుతోంది, ముఖ్యంగా ప్రామాణిక చికిత్సలకు స్పందించని లేదా వ్యాధి తీవ్రమైన దశకు చేరుకున్న రోగులకు ఇది ఎంతో ప్రయోజనకారి. చీనూ ఇంగ్లాండ్ జాతీయ క్యాన్సర్ క్లినికల్ డైరెక్టర్ పీటర్ జాన్సన్ మాట్లాడుతూ, ''మైలోమా ఒక ప్రమాదకరమైన రక్తం క్యాన్సర్. అయితే, కొత్త టార్గెటెడ్ థెరపీలను ప్రవేశపెట్టిన తర్వాత రోగుల పరిస్థితిలో క్రమంగా మెరుగుదల కనిపించింది. ఈ కొత్త చికిత్సతో ఇంగ్లాండ్‌లోని రోగులు ముందుగా లబ్ధి పొందడం సంతోషంగా ఉంది. ఇది క్యాన్సర్‌ను చాలా సంవత్సరాల పాటు అదుపులో ఉంచే సామర్థ్యాన్ని కలిగి ఉంది'' అని అన్నారు. ట్రయల్స్‌లో 'బొర్టెజోమిబ్', 'డెక్సామెథాసోన్'తో కలిపి వాడినప్పుడు, ఈ ఔషధం క్యాన్సర్ వ్యాప్తిని సగటున మూడు సంవత్సరాలు ఆలస్యం చేసింది. సాధారణంగా ఉపయోగించే 'దరట్యుముమాబ్' వంటి చికిత్సలు తీసుకున్న రోగులలో వ్యాధి ఒక సంవత్సరంలోనే తీవ్రమైంది. షెఫీల్డ్‌కు చెందిన 60 ఏళ్ల పాల్ సిల్వెస్టర్ లాంటి వారికి ఈ కొత్త ఔషధం జీవితాన్ని మార్చివేసింది. 2023లో మల్టిపుల్ మైలోమాతో బాధపడుతున్న ఆయనకు, మొదటి చికిత్స విఫలమైన తర్వాత రాయల్ హాలమ్‌షైర్ ఆసుపత్రిలో ఒక ప్రారంభ యాక్సెస్ ప్రోగ్రామ్ ద్వారా ఈ ఔషధం అందింది. ''ఈ చికిత్స నా జీవితంలోకి ఆశలను తిరిగి తెచ్చింది. ఇది అద్భుతంగా పనిచేసింది మొదటి డోస్ తీసుకున్న రెండు లేదా మూడు వారాలలోనే నేను ఉపశమనం పొందాను'' అని సిల్వెస్టర్ తెలిపారు.

# పీరియడ్స్ నొప్పిని తగ్గించే టీలు..



ప్రతి నెలా పీరియడ్స్ సమయంలో కొంత మంది స్త్రీలు కడుపు నొప్పితో చాలా బాధపడుతారు. ఈ నొప్పి వల్ల వాళ్లకు ఒత్తిడి, అసౌకర్యం, అలసట లాంటి సమస్యలు వస్తుంటాయి. మందులు వాడకుండా సహజంగా ఈ నొప్పి నుండి ఉపశమనం పొందాలనుకునే వాళ్లకు కొన్ని రకాల టీలు బాగా సహాయపడుతాయి. అల్లం మన వంటింట్లో ఎప్పుడూ ఉండేదే. దీనికి చాలా ఔషధ గుణాలు ఉన్నాయి. ఇది శరీరంలో నొప్పి, వాపును తగ్గించడంలో బాగా పని చేస్తుంది. పీరియడ్స్ సమయంలో వచ్చే కడుపు నొప్పి, మలబద్ధకం, ఒత్తిడి తగ్గించడానికి అల్లం టీ బాగా ఉపయోగపడుతుంది. రోజుకు ఒకసారి తేలికపాటి అల్లం టీ తాగితే మంచి ఉపశమనం దొరుకుతుంది. దాల్చిన చెక్క టీ తీపి, మసాలా రుచి కలిగి ఉంటుంది. ఇది శరీరంలో ఉండే నొప్పి, వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. కొన్ని పరిశోధనల ప్రకారం.. ఈ టీ గర్భాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పీరియడ్స్ సమయంలో వచ్చే తీవ్రమైన నొప్పిని తగ్గించుకోవాలంటే.. దాల్చిన చెక్కతో చేసిన వేడి టీ తాగడం మంచిది. పెప్పర్ మింట్ ఆకుల నుండి తయారు చేసే ఈ టీ తాగితే శరీరం చాలా రిఫ్రెషింగ్ గా అనిపిస్తుంది. ఇది కండరాలను సడలించే గుణాలను కలిగి ఉంటుంది. పెప్పర్ మింట్ టీ తాగితే కడుపు నొప్పి తగ్గుతుందని కొంతమంది మహిళలు చెబుతున్నారు. దీనికి పూర్తి శాస్త్రీయ ఆధారాలు లేకపోయినా.. ఇది ఒక సహజమైన రిలాక్సింగ్ మార్గంగా భావించవచ్చు. క్యామోమైల్ పువ్వులతో తయారు చేసే ఈ టీకి మంచి సువాసన ఉంటుంది. ఇది మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. పీరియడ్స్ సమయంలో సరిగా నిద్ర పట్టని మహిళలకు ఇది మంచి ఉపశమనాన్ని ఇస్తుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం.. ఇది కొంత వరకు అధిక రక్తస్రావాన్ని కూడా తగ్గిస్తుంది. రెడ్ రాస్ప్‌బెర్రీ ఆకుల టీ రుచి బ్లాక్ టీ లా ఉంటుంది. ఇది ముఖ్యంగా గర్భాశయ కండరాలను బలపరచడంలో సహాయపడుతుందని నమ్ముతారు.



# నిద్ర తగ్గితే వచ్చే ప్రమాదకర సమస్యలు

నిద్ర అనేది మనిషి ఆరోగ్యం, శ్రేయస్సులో అత్యంత ముఖ్యమైన భాగం. అవసరమైన గంటలు నిద్ర లేకపోవడం, మంచి నాణ్యత గల నిద్ర దొరకకపోవడం వల్ల ఆరోగ్యంపై అనేక విధాలుగా ప్రభావం పడుతుంది. ప్రతిరోజూ కనీసం 7,8 గంటలు నిద్రపోవడం చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. ఇది మన శరీరానికి, మనస్సుకు అవసరమైన విశ్రాంతిని అందిస్తుంది. అయితే, చాలామంది తమ నిద్ర సమయాన్ని ఇతర పనుల కోసం కేటాయించి విశ్రాంతి తీసుకోవడం లేదు. ఇలా చేయడం వల్ల కేవలం నిద్ర ఆరోగ్యంపైనే కాదు, మొత్తం శరీరం, శ్రేయస్సుపైనా ప్రతికూల ప్రభావం పడుతుంది. బరువు పెరగడం నుంచి క్యాన్సర్, మధుమేహం, డిప్రెషన్ వంటి తీవ్రమైన వ్యాధుల ముప్పు పెరగడం వరకు, ఈ జాబితా అంతులేనిది. అందుకే, చక్కగా నిద్రపోవడం అత్యవసరం. 1. బరువు పెరుగుట: మీరు నిద్ర లేకపోతే, అది ఆకలిని నియంత్రించే హార్మోన్లైన 'ఘ్రెలిన్', 'ల్యాప్టిన్' సమతుల్యతను ప్రభావితం చేస్తుంది. దీనివల్ల మీకు అధిక కేలరీలు, చక్కెర పదార్థాలపై కోరిక పెరిగి, ఎక్కువగా తినేలా చేస్తుంది. ఇది తక్కువ శక్తి, తక్కువ శారీరక శ్రమతో కలిసి బరువు పెరగడానికి దారితీస్తుంది. 2. టైప్ 2 మధుమేహం ప్రమాదం: మీరు నిద్రలేమితో బాధపడుతున్నప్పుడు, ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకునే మీ శరీర సామర్థ్యం దెబ్బతింటుంది. దీనివల్ల 'ఇన్సులిన్ రెసిస్టెన్స్' ఏర్పడుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది, కాలక్రమేణా టైప్ 2 మధుమేహానికి దారితీస్తుంది. 3. గుండె జబ్బుల ప్రమాదం: నిద్రలేమి గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఇది అధిక రక్తపోటుకు దారితీస్తుంది, 'కార్టిసాల్' వంటి ఒత్తిడి హార్మోన్లను పెంచుతుంది మరియు మంటను కలిగిస్తుంది. ఈ కారకాలన్నీ కలిసి గుండె జబ్బులు, స్ట్రోక్ మరియు ఇతర గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయి. 4. బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ: నిద్రలో మీ శరీరం 'సైటోకైన్‌లను' విడుదల చేస్తుంది, ఇవి అంటువ్యాధులు మరియు మంటలతో పోరాడటానికి సహాయపడతాయి. అయితే, మీకు అవసరమైన నిద్ర లేకపోతే, సైటోకైన్ ఉత్పత్తి తగ్గుతుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను బలహీనపరుస్తుంది. దీంతో జలుబు, ఫ్లూ వంటి సాధారణ వ్యాధుల బారిన పడే అవకాశం పెరుగుతుంది.

# ఎడమవైపు తిరిగి పడుకుంటే.. రోగాలు నయం అవుతాయా?



ఎడమవైపు తిరిగి పడుకోవడం మన శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఎడమ వైపుకి తిరిగి నిద్రపోవడం వల్ల గుండెకు రక్త ప్రసరణ బాగా జరుగుతుంది. దీంతో హృదయంపై ఒత్తిడి తగ్గుతుంది. గుండె సమస్యలను కూడా దూరం చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. మంచి ఆరోగ్యకరమైన నిద్ర ప్రతి ఒక్కరినీ చాలా ముఖ్యం. ఎందుకంటే.. నిద్ర వల్ల శరీరం, ప్రతి అవయవం దానికి అదిగా పునర్ శక్తిని సాధించుకుంటాయి. అయితే, ఇలా నిద్రపోతున్నప్పుడు సరైన దిశ కూడా చాలా ముఖ్యం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇందుకోసం ఎడమవైపు తిరిగి పడుకోవడం మన శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఎడమ వైపుకి తిరిగి నిద్రపోవడం వల్ల గుండెకు రక్త ప్రసరణ బాగా జరుగుతుంది. దీంతో హృదయంపై ఒత్తిడి తగ్గుతుంది. గుండె సమస్యలను కూడా దూరం చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. ఎడమ వైపుకి తిరిగి నిద్రపోవడం వల్ల లింఫ్ వ్యవస్థ ద్వారా శరీరంలో ఉన్న విషపదార్థాలు బయటకు వెళ్తాయి. దీంతో కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది. ఎడమ వైపుకి తిరిగి నిద్రపోవడం వల్ల ఎసిడిటీ, గ్యాస్ సమస్యలను తగ్గించుకోవచ్చు. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఆరోగ్యంగా ఉంటారు. ఎడమ వైపుకి తిరిగి నిద్రపోవడం వల్ల గర్భిణీలకు మేలు కలుగుతుంది. రక్త ప్రసరణ బాగా జరుగుతుంది. హెల్తీగా ఉండొచ్చు. సరిగ్గా ఎడమ వైపుకి తిరిగి నిద్రపోవడం వల్ల వెన్నెముకకు ఒత్తిడి కలగదు. హాయిగా, ప్రశాంతంగా నిద్రపోవచ్చు. ఎడమ వైపుకి తిరిగి నిద్రపోవడం వల్ల ఒళ్లు నొప్పులు తగ్గిపోతాయి. శ్వాస బాగా అందుతుంది. అలాగే నిద్ర నాణ్యత కూడా మెరుగుపడుతుంది. ఎడమ వైపుకి తిరిగి నిద్రపోవడం వల్ల ఆస్తమా వంటి ఊపిరితిత్తుల సమస్యలు తగ్గుతాయి. ఒత్తిడిని తగ్గించి శ్వాస సంబంధిత సమస్యల్ని సులువుగా తగ్గిస్తుంది. ఎడమ వైపుకి తిరిగి నిద్రపోవడం వల్ల పిత్తాశయం పనితీరు మెరుగవుతుంది. జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది.

# దెయ్యం అనుకుని భయపడుతున్నారా..?

ప్రపంచవ్యాప్తంగా దాదాపు వంద కోట్ల మందిని ప్రభావితం చేస్తున్న 'అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా' అనే నిద్ర సంబంధిత సమస్య, వాతావరణంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా మరింత తీవ్రంగా మారవచ్చు, దీని బారిన పడే వారి సంఖ్య కూడా గణనీయంగా పెరగొచ్చు అని ఒక కొత్త అధ్యయనం తేల్చింది. 'నేచర్ కమ్యూనికేషన్స్' జర్నల్‌లో ప్రచురించిన ఈ నివేదిక, గ్లోబల్ వార్మింగ్ నిద్రలో శ్వాస తీసుకోవడంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలియజేస్తుంది. న్యూఢల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) 2023లో 'స్లీప్ మెడిసిన్ రివ్యూస్' జర్నల్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, భారతదేశంలో పని చేసే వయస్సు గల 10.4 కోట్ల మంది అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ అప్నియాతో బాధపడుతున్నారు. వీరిలో దాదాపు 50 శాతం మంది మధ్యస్థ లేదా తీవ్రమైన రూపంలో ఈ సమస్యను కలిగి ఉన్నారు. వాతావరణ మార్పులు ఈ సంఖ్యను మరింత పెంచవచ్చని ప్రస్తుత అధ్యయనం హెచ్చరిస్తోంది. స్లీప్ అప్నియా అనేది ఒక సాధారణ నిద్ర రుగ్మత. నిద్రిస్తున్నప్పుడు సరిగా శ్వాస తీసుకోలేకపోవడమే దీని ప్రధాన లక్షణం. ఈ స్థితిలో గొంతులోని కండరాలు శ్వాస మార్గాలను ఇరుకుగా మార్చడం వల్ల శ్వాస తీసుకోవడం, రక్తంలో ఆక్సిజన్ స్థాయిలు ప్రభావితమవుతాయి. దీని గురించి అవగాహన లేని వారు చాలా మంది తమ మీద దెయ్యం వచ్చి వాలిందని, గొంతునులుముతోందని చెప్తుంటారు. నిజానికి ఈ సమస్య ఉన్నవారిలో ఇలా జరుగుతుంటుంది. స్లీప్ అప్నియా వల్ల గుండె సంబంధిత వ్యాధులు, ఆందోళన, నిరాశ, డిమెన్షియా, పార్కిన్సన్స్ వ్యాధి వంటి మానసిక సమస్యలు వచ్చే ప్రమాదం పెరుగుతుందని గత అధ్యయనాలు తెలిపాయి. అధ్యయనంలో కీలక అంశాలు: అధిక ఉష్ణోగ్రతలు ఉన్న రోజుల్లో స్లీప్ అప్నియా వచ్చే అవకాశాలు 45 శాతం వరకు పెరగవచ్చని ఈ అధ్యయనం కనుగొంది. వాతావరణ మార్పుల ప్రభావం యూరోపియన్ దేశాల్లో మరింత బలంగా ఉండొచ్చని అంచనా. అయితే, భారతదేశం, ఇజ్రాయెల్, బ్రెజిల్ వంటి తక్కువ తలసరి స్థూల దేశీయ ఉత్పత్తి ఉన్న దేశాల జనాభాలో ఈ ప్రభావాలు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. పారిశ్రామికీకరణకు ముందు స్థాయిల కంటే ప్రపంచ వాతావరణ ఉష్ణోగ్రత 1.8 డిగ్రీల సెల్సియస్ పెరిగితే, 2100 నాటికి అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా వల్ల కలిగే భారం, ప్రభావాలు, ఖర్చులు రెట్టింపు కావచ్చని అధ్యయనం అంచనా వేసింది. 2023లో గ్లోబల్ వార్మింగ్ కారణంగా స్లీప్ అప్నియా పెరగడం వల్ల 29 దేశాలలో 7.8 లక్షలకు పైగా ఆరోగ్యకరమైన జీవిత సంవత్సరాలు, 10.5 కోట్ల కార్యాలయ పని దినాలు కోల్పోయినట్లు రచయితలు పేర్కొన్నారు. దీనివల్ల మొత్తం 98 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లిందని, ఇందులో కార్యాలయ ఉత్పాదకత నష్టం 30 బిలియన్ డాలర్లు, జీవన నాణ్యత నష్టం 68 బిలియన్ డాలర్లుగా ఉందని వివరించారు.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

## లిటన్ దాస్ మెరుపులు.. బంగ్లాదేశ్ 484/9



శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టులో బంగ్లాదేశ్ మొదటి ఇన్నింగ్స్‌లో (దీAచీ జం౧ూ) భారీ స్కోరును సాధించింది. బుధవారం రెండో రోజు ఆట ముగిసే సమయానికి బంగ్లాదేశ్ 151 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 484 పరుగులు చేసింది. ఓవర్‌నైట్ స్కోరు 292/3తో తిరిగి బ్యాటింగ్ చేపట్టిన బంగ్లాదేశ్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది.కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ శాంటో ఎక్కువ సేపు క్రీజులో నిలువలేక పోయాడు. 279 బంతుల్లో 15 ఫోర్లు, ఒక సిక్స్‌తో 148 పరుగులు చేసి ఔటయ్యాడు. అయితే తర్వాత వచ్చిన వికెట్ కీపర్ లిటన్ దాస్‌తో కలిసి మరో ఓవర్‌నైట్ బ్యాటర్ ముష్ఫికుర్ రహీం ఇన్నింగ్స్‌ను కుదుట పరిచాడు. (దీAచీ జం౧ూ) ఇద్దరు లంక బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ స్కోరును ముందుకు నడిపించారు. రహీం సమన్వయంతో బ్యాటింగ్ చేయగా దాస్ మాత్రం ధాటిగా ఆడాడు. ఈ జోడీని విడగొట్టేందుకు లంక బౌలర్లు చాలా సేపటి వరకు శ్రమించాల్సి వచ్చింది. దాస్ బ్యాటింగ్ వన్డేలను తలపించింది. వరుస ఫోర్లతో అతను ప్రత్యర్థి జట్ల బౌలర్లను హడలెత్తించాడు. రహీం మాత్రం డిఫెన్స్‌కే పరిమితమయ్యాడు. మారథాన్ ఇన్నింగ్స్ ఆడిన రహీం 350 బంతుల్లో 9 ఫోర్లతో 163 పరుగులు చేసి ఔటయ్యాడు. ఈ క్రమంలో నజ్ముల్, దాస్‌లతో కలిసి రెండు కీలక భాగస్వామ్యాల్లో పాలు పంచుకున్నాడు. మరోవైపు చిరస్మరణీయ బ్యాటింగ్‌తో అలరించిన దాస్ 123 బంతుల్లో 11 ఫోర్లు, ఒక సిక్స్‌తో 90 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. ఇదే సమయంలో సెంచరీ చేసే అవకాశాన్ని తృటిలో చేజార్చుకున్నాడు. ఆ తర్వాత లంక బౌలర్లు వరుసగా వికెట్లను తీశారు. ఆట ముగిసే సమయానికి హసన్ మహమూద్, నాహిద్ రాణా క్రీజులో ఉన్నారు. కాగా, లంక బౌలర్లలో అసిత ఫెర్నాండో, మిలన్ రత్నాయకే, తరిందు రత్నాయకే మూడేసి వికెట్లను పడగొట్టారు.

## కెఎల్ రాహుల్‌పై గురుతర బాధ్యత

ఇంగ్లండ్‌తో జరిగే సిరీస్‌లో అందరి కళ్లు టీమిండియా స్టార్ ఆటగాడు కెఎల్ రాహుల్‌పైనే నిలిచాయి. సీనియర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మలు టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో సిరీస్‌లో టీమిండియా బ్యాటింగ్ భారాన్ని మోయాల్సిన గురుతర బాధ్యత రాహుల్‌పై నెలకొంది. ఇంగ్లండ్‌పై భారత్ ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడుతున్న సంగతి తెలిసిందే. శుక్రవారం హెడిరగ్లే వేదికగా తొలి టెస్టు ఆరంభం కానుంది. ఈ సిరీస్‌లో టీమిండియా దాదాపు సరికొత్త జట్టుతోనే బరిలోకి దిగుతోంది. సీనియర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్, మహ్మద్ షమి తదితరులు జట్టుకు అందుబాటులో లేరు. ఈ కీలక ఆటగాళ్లు లేకుండానే భారత్ ఈ సిరీస్‌కు సిద్ధమైంది. ఇలాంటి స్థితిలో ప్రస్తుతం జట్టులో ఏకైక అనుభవజ్ఞుడైన బ్యాటర్ కెఎల్ రాహుల్ ఒక్కడే. జట్టును ముందుండి నడిపించాల్సిన బాధ్యత అతనిపై నెలకొంది. ఈ సిరీస్‌లో యశస్వి జైస్వాల్‌తో కలిసి రాహుల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించే అవకాశం ఉంది. ఇంగ్లండ్ సిరీస్ కోసం రాహుల్ ముందుగానే ఇక్కడికి వచ్చేశాడు. ఇండియా ఎ తరఫున అనాధికార టెస్టులో కూడా బరిలోకి దిగాడు. ఈ మ్యాచ్‌లో రాహుల్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. ఇక ఐపిఎల్‌లోనూ రాహుల్ నిలకడైన బ్యాటింగ్‌తో అలరించాడు. ఇంగ్లండ్ సిరీస్‌లో కూడా సత్తా చాటేందుకు సిద్ధమయ్యాడు. ప్రస్తుతం అతను టీమిండియాకు చాలా కీలకంగా మారాడు. యువ ఆటగాళ్లతో కూడిన జట్టుకు మార్గదర్శకం చూపించాల్సిన బాధ్యత రాహుల్‌పై ఉంది. బ్యాటింగ్ భారాన్ని అతనే మోయక తప్పదు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్, ఓపెనర్ యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్, కరుణ్ నాయర్, రవీంద్ర జడేజాలు జట్టులో ఉన్నా వీరికి రాహుల్‌కు ఉన్నంత అనుభవం లేదనే చెప్పాలి. రాహుల్‌ను తప్పిస్తే ప్రస్తుతం జట్టులో సీనియర్లు ఇద్దరే ఉన్నారు. వీరిలో ఒకరు జడేజా కాగా, మరోకరు స్పీడ్‌స్టర్ జస్‌ప్రిత్ బుమ్రా.





## కోహ్లీపై బెన్ స్టోక్స్ ఆసక్తికర కామెంట్స్

భారత్, ఇంగ్లండ్ మధ్య తొలి టెస్ట్ మ్యాచ్ ప్రారంభం కావడానికి ఇంకో రెండు రోజులే (శుక్రవారం నుంచి ప్రారంభం) ఉంది. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మలు లేకుండానే భారత్ బరిలోకి దిగుతోంది. యువ క్రికెటర్ శుభ్‌మాన్ గిల్ సారథ్యంలో భారత్ జట్టు ఈ సిరీస్‌లో ఎలా ఆడనుందో అని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సిరీస్ ఆరంభానికి ముందు ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్.. విరాట్ కోహ్లి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. కోహ్లి లేకుంటే మ్యాచ్‌లో మజా ఉండదు అని కామెంట్ చేశాడు. టీమిండియా కోహ్లి సేవలను కచ్చితంగా మిస్ అవుతుందన్న స్టోక్స్ .. అతని పోరాట పటిమ, పట్టుదలకు ఎవరూ సాటిరారని అన్నాడు. 18వ నెంబర్‌ను కోహ్లి తన గుర్తింపుగా మార్చుకున్నాడని.. వేరే ఆటగాడిపై ఆ నెంబర్ చూడటం విచిత్రంగా అనిపిస్తుందని పేర్కొన్నాడు. కోహ్లి లేని టెస్ట్ క్రికెట్ అంత గొప్పగా ఉండదని.. కోహ్లి ప్రత్యర్థిగా ఆడటంలో మజా ఉంటుందని తెలిపాడు. మైదానంలో ఉన్నప్పుడు తాను, కోహ్లి దాన్ని యుద్ధరంగంగా భావిస్తామని.. ఆట విషయంలో ఇద్దరి ఆలోచనలు ఒకేలా ఉంటాని.. కోహ్లి ఒక క్లాస్ ప్లేయర్ అని ప్రశంసలు కురిపించాడు.

## రోహిత్ సరసన మ్యాక్స్‌వెల్



టీ20 క్రికెట్ లో ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ గ్లెన్ మ్యాక్స్ వెల్ అరుదైన రికార్డు సాధించాడు. ఈ క్రమంలో భారత స్టార్ క్రికెటర్ రోహిత్ శర్మ సరసన మ్యాక్సీ చేరాడు. మేజర్ లీగ్ క్రికెట్ 2025లో భాగంగా లాస్ ఏంజెలెస్ నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో మ్యాక్స్‌వెల్ వాషింగ్టన్ ఫ్రీడమ్ జట్టు తరఫున బరిలో దిగాడు. ఈ మ్యాచ్‌లో మ్యాక్స్ వెల్ శతకంతో విజృంభించాడు. కేవలం 49 బంతుల్లో 2 ఫోర్లు, 13 సిక్సర్లతో 216.33 స్ట్రైక్ రేట్ తో అజేయంగా 106 పరుగులు చేశాడు. పొట్టి ఫార్మాట్ లో తనకు ఇది ఎనిమిదో సెంచరీ. దీంతో టీ20 క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన నాలుగో క్రికెటర్ గా మ్యాక్స్ వెల్ నిలిచాడు. ఈ క్రమంలో రోహిత్ శర్మ, జోస్ బట్లర్, అరోన్ ఫించ్, డేవిడ్ వార్నర్ సరసన మ్యాక్సీ నిలిచాడు. వార్నర్, ఫించ్, రోహిత్, బట్లర్, మైఖేల్ క్లింగర్ కూడా ఎనిమిది %u%20 సెంచరీలు సాధించారు. కాగా, ఈ ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాడు వెస్టిండీస్ ఐకాన్ క్రిస్ గేల్ తొలి స్థానంలో ఉన్నాడు. గేల్ మొత్తం 463 మ్యాచ్‌ల్లో 22 సెంచరీలు చేశాడు. తర్వాత పాకిస్తాన్ బ్యాటర్ బాబర్ ఆజం (11), దక్షిణాఫ్రికాకు చెందిన రిలీ రోసౌ(9), భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి (9) ఉన్నారు. మ్యాచ్ విషయానికి వస్తే.. మ్యాక్స్‌వెల్ తోపాటు మిచెల్ ఓవెన్ 11 బంతుల్లో 32 పరుగులతో చెలరేగడంతో లాస్ ఏంజెలెస్ నైట్‌రైడర్స్ పై వాషింగ్టన్ ఫ్రీడమ్ 113 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. కాగా, గత సంవత్సరం జట్టుకు నాయకత్వం వహించిన స్టీవ్ స్మిత్ లేక పోవడంతో.. అతని స్థానంలో కెప్టెన్ గా గ్లెన్ మ్యాక్స్‌వెల్ బాధ్యతలు చేపట్టాడు. అతని కెప్టెన్సీలో జట్టు ఇప్పటివరకు ఒక మ్యాచ్ గెలిచి ఒక మ్యాచ్ ఓడిపోయింది.

## జాన్ అబ్రహంతో కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా భేటీ



భారతదేశంలో క్రీడా శక్తి వేగంగా అభివృద్ధి చెందుతుందని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పేర్కొన్నారు. భారత ఫుట్‌బాల్ క్రీడను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడంలో ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. కేంద్ర సమాచార, ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి బుధవారం బాలీవుడ్ సినీ నటుడు జాన్ అబ్రహం, నార్త్ ఈస్ట్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ జజూూ మందార్ తమ్హానేను కలిశారు. ఈ సందర్భంగా మందార్ తమ్హానే జ్యోతిరాదిత్య సింధియాకు కొత్త జెర్సీని అందజేశారు. ఈ మేరకు కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా కీలక ట్వీట్ చేశారు. జాన్ అబ్రహం, మందార్ తమ్హానేను కలవడం ఆనందంగా ఉందంటూ పేర్కొన్నారు. ''క్రీడల పట్ల లోతైన అభిరుచిని, యువ ప్రతిభను గుర్తించి, శిక్షణతో తీర్చిదిద్ది, మద్దతు ఇచ్చే తపనను పంచుకునే వ్యక్తితో కనెక్ట్ అవ్వడం ఎల్లప్పుడూ ఆనందంగా ఉంటుంది.. ముఖ్యంగా భారతదేశ క్రీడా శక్తి కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈశాన్య ప్రాంతంలో వారి సహకారం ఎంతో తోడ్పాటునందిస్తుంది. ఫుట్‌బాల్ పట్ల జాన్‌కు ఉన్న అజేయమైన ఉత్సాహం.. మన నేల నుంచి మెస్సీ లేదా రొనాల్డో ఎదగడాన్ని చూడాలనే ఆయన కల నిజంగా స్ఫూర్తిదాయకం.. భారత ఫుట్‌బాల్‌ను కొత్త శిఖరాలకు తీసుకెళ్లడంలో అతని కల ఫలించాలని.. వారి జట్టుకు గొప్ప విజయాలను అందించాలని కోరుకుంటున్నాను''.. అంటూ జ్యోతిరాదిత్య సింధియా ట్వీట్ చేశారు.

## ఇన్ని కండీషన్లు ఎందుకు?



ఈ వారం విడుదల కాబోతున్న సితారే జమీన్ పర్ మీద అమీర్ ఖాన్ కాసింత ఓవర్ కాన్ఫిడెన్స్ గా కనిపిస్తున్నాడు. ఎడతెగని ప్రమోషన్లతో మీడియాకు గతంలో ఎప్పుడూ లేనన్ని ఇంటర్వ్యూలు ఇస్తున్న ఈ విలక్షణ హీరో పబ్లిసిటీ పరంగా ఏ చిన్న అవకాశాన్ని వదిలిపెట్టే ఉద్దేశంలో లేడు. ఓటిటి సంస్థలు పోస్ట్ థియేటర్ రిలీజ్ స్ట్రీమింగ్ కి వంద కోట్లకు పైగా ఆఫర్ ఇచ్చినా తిరస్కరించిన అమీర్ ఈసారి యూట్యూబ్ లో పే పర్ వ్యూ మోడల్ లో రిలీజ్ చేస్తాడనే దాని మీద ఇండస్ట్రీలో రకరకాల చర్చలు జరుగుతున్నాయి. ఇవి చాలదన్నట్టు తన సినిమాను వేసుకునే ఎగ్జిబిటర్లకు అమీర్ కండీషన్లు షాక్ ఇస్తున్నాయి. వాటి ప్రకారం దేశవ్యాప్తంగా ఏ థియేటర్, మల్టీప్లెక్సులో సితారే జమీన్ పర్ షో ఉదయం 11 గంటల కన్నా ముందే వేయకూడదు. ఒకవేళ సింగల్ స్క్రీన్ లో ఈ సినిమా కావాలంటే మొత్తం నాలుగు షోలు దీనికే కేటాయించాలి. షేరింగ్ ఉండదు. ఉదాహరణకు ముంబై, ఢల్లీలాంటి నగరాల్లో కుబేర, 8 వసంతాలు లాంటి ఇతర బాషా సినిమాలకు ఒకటో రెండో షోలు ఇద్దామంటే కుదరదు. అన్నీ అమీర్ కు ఇవ్వాల్సిందే. లేదంటే వదులుకోవాలి. రెండు స్క్రీన్లున్న సముదాయమైతే ఖచ్చితంగా మొదటి రోజు ఎనిమిది షోలు వేయాల్సిందే. స్క్రీన్ సంఖ్యను బట్టి ఇవి పెరుగుతాయి. సాయంత్రం 6 లోపు అవి పూర్తవ్వాలి. ఆపై ఎక్స్ ట్రా షోలు కావాలంటే ఎగ్జిబిటర్ ఇష్టం. ఏదో బాహుబలి, కెజిఎఫ్, కల్కి లాగా విజువల్ గ్రాండియర్ తీసినట్టు అమీర్ ఖాన్ ఇన్నేసి నిబంధనలు పెట్టడం డిస్ట్రిబ్యూటర్లు ఇష్టపడటం లేదు. పబ్లిక్ టాక్ ని బట్టి అప్పటికప్పుడు షోలను మార్చుకునే వెసులుబాటు హక్కు అందరికీ ఉంటుందని, కానీ బలవంతంగా ఫస్ట్ డే ఇన్నేసి షోలు వేయమని చెప్పడం భావ్యం కాదని అంటున్నారు.

## ధనుష్ మూవీగా చూడటం లేదా

తమిళంలో ధనుష్‌కున్న ఫాలోయింగ్ చిన్నదేమీ కాదు. సూర్య, విక్రమ్ లను దాటిపోయే స్థాయిలో ఇతని సినిమాలు చాలాసార్లు భారీ వసూళ్లు తీసుకొచ్చాయి. వడ చెన్నై, రఘువరన్ బిటెక్ (విఐపి), కర్ణన్, మారి ఆషామాషీ హిట్లు కాదు. మధ్యలో కొన్ని నిరాశపరిచినా



మాస్ లో తనకున్న ఫాలోయింగ్ పెద్దదే. అయితే కుబేరకు మాత్రం ఆశ్చర్యకరంగా తమిళ బుకింగ్స్ ఆశించిన స్థాయిలో లేకపోవడం అరవ ట్రేడ్ ని విస్మయపరుస్తోంది. నిజానికి అక్కడ టూరిస్ట్ ఫ్యామిలీ తర్వాత మళ్ళీ థియేటర్లను నింపిన సినిమా మరొకటి రాలేదు. అందుకే కుబేర మీద బోలెడు నమ్మకం పెట్టుకుని ఎదురు చూశారు. తెలుగు బుకింగ్స్ బాగున్నాయి. దీనికి కారణాలు ఏంటయ్యా అంటే కుబేరను వాళ్ళు తెలుగు టు తమిళ్ డబ్ చేసిన మూవీగా భావిస్తున్నారట. ఈ డౌట్ వచ్చే ధనుష్ చెన్నైలో జరిగిన ఈవెంట్ లో రెండు వెర్షన్లు విడివిడిగా షూట్ చేశామని ప్రత్యేకంగా చెప్పాడు. అయినా సరే అక్కడి జనాలు నమ్మడం లేదు కాబోలు. ముఖ్యంగా దర్శకుడు శేఖర్ కమ్ముల వాళ్లకు పరిచయం లేకపోవడం దీనికి కారణమని చెప్పొచ్చు. ఎందుకంటే ఆనంద్, గోదావరి, హ్యాపీ డేస్, లీడర్, ఫిదా ఇవేవి తమిళంలో డబ్బింగ్ కాలేదు. నయనతారతో తీసిన కహాని రీమేక్ అనామిక డిజాస్టర్ కావడం వల్ల తన పేరు తమిళంలో రిజిస్టర్ కాలేకపోయింది. లేదంటే సీన్ వేరుగా ఉండేదేమో. మనమేమో ఇక్కడ డబ్బింగ్, రీమేక్ అనే తేడా లేకుండా కంటెంట్ బాగుంటే చాలు నెత్తిన బెట్టుకుంటున్నాం. అక్కడేమో మనది కాదు, ఇది తెలుగువాళ్ళు తీసిందంటూ ఏవేవో ఫీలింగ్స్ పెట్టుకుని ఇంటరెస్ట్ తగ్గించుకుంటున్నారు. అయినా సరే కుబేర టీమ్ మాత్రం ధీమాగా ఉంది.



## ట్రైన్ ప్రయాణంలో పెద్దికి ఏం పని

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు కలయికలో తెరకెక్కుతున్న పెద్దికి సంబంధించిన కీలక ఎపిసోడ్ ప్రస్తుతం జరుగుతోంది. భారీ ఎత్తున వేసిన ట్రైన్ సెట్ లో ముఖ్యమైన సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. ఇది ఇప్పటి దాకా చూడని స్థాయిలో ఉంటుందని, గతంలో ట్రైన్ బ్యాక్ డ్రాప్ లో లెక్కలేనన్ని సినిమాలు వచ్చినప్పటికీ నెవర్ బిఫోర్ తరహాలో బుచ్చిబాబు తెరకెక్కిస్తున్నాడని ఇన్ సైడ్ టాక్. ఇంకో ఆసక్తికరమైన విషయం ఏంటంటే ఇది ప్రారంభంలో వచ్చే చరణ్ ఇంట్రోగా వస్తుందట. హై ఇంటెన్స్ యాక్షన్ తో ఈ స్థాయి పరిచయం ఈ మధ్య ఎవరికీ జరగలేదనే స్థాయిలో ఉంటుందట. ఫైట్ మాస్టర్ నభాకాంత్ నేతృత్వంలో ఈ మొత్తం ఎపిసోడ్ వేరే లెవెల్ లో ఉంటుందని ఊరిస్తున్నారు. అవినాష్ కొల్ల ప్రొడక్షన్ డిజైన్ గొప్పగా ఉందని సెట్ చూసిన వాళ్ళ మాట. ఇదిలా ఉండగా అనుకున్న టైం కన్నా చాలా ముందగానే పెద్ది షూట్ అయిపోయేలా ఉంది. ఇంకా పాటల చిత్రీకరణ మొదలుపెట్టనప్పటికీ ముందు టాకీ పార్ట్ ఫినిష్ చేసి ఆపై వాటి సంగతి చూస్తారట. ఈ ఏడాది చివర్లోగా ఫస్ట్ కాపీ సిద్ధం చేయాలనే లక్ష్యంతో చరణ్, బుచ్చిబాబు ఉన్నట్టు సమాచారం. వచ్చే ఏడాది మార్చి 27 విడుదల ఇంకా దూరంలో ఉన్నప్పటికీ పోస్ట్ ప్రొడక్షన్, ప్రమోషన్లకు ఎక్కువ సమయం వచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. మైత్రి, వృద్ధి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ విలేజ్ డ్రామాలో జాన్వీ కపూర్, దివ్యేందు, శివరాజ్ కుమార్, జగపతిబాబు ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం పట్ల కొన్ని అనుమానాలు ఉన్నప్పటికీ అవి టీజర్ తో తగ్గాయి. ఫైనల్ అవుట్ పుట్ కి కూడా ఇంతే బ్రహ్మాండంగా ఇవ్వాలని ఫాన్స్ కోరుతున్నారు.

## ఈ పుకార్లు ఎక్కడి నుంచి వస్తున్నాయో..



స్టార్ హీరోయిన్ సమంత ఇటీవల నిర్మాతగా మారి 'శుభం' సినిమాతో పెద్ద హిట్‌ను అందుకున్న విషయం తెలిసిందే. ఈ ఉత్సాహంలో ఆమె నిర్మాతగా మరిన్ని మంచి సినిమాలను నిర్మించాలన్న ప్లాన్‌లో ఉందట. ఇదిలాఉండగా ఏడాది పాటు సినిమాలకు బ్రేక్ ఇచ్చి ఇప్పుడు హీరోయిన్‌గా తిరిగి సినిమాలతో బిజీగా మారనుంది. తన నటనతో అందంతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది ఆమె. బ్యూటీఫుల్ లవ్ స్టోరీగా సంచలనం సృష్టించిన సినిమా ఏ మాయ చేసావే. క్రియేటివ్ డైరెక్టర్ గౌతమ్ మీనన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాతోనే స్టార్ హీరోయిన్ సమంత టాలీవుడ్ కు పరిచయమైంది. అలాగే ఈ సినిమాలో నాగచైతన్య హీరో గా నటించిన విషయం తెలిసిందే. అయితే ఏ మాయ చేసావే సినిమా వచ్చే నెల 18న రీ రిలీజ్ కానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో నాగచైతన్యతో కలిసి సమంత పాల్గొంటుందని వార్తలు వచ్చాయి. తాజాగా దీనిపై సమంత క్లారిటీ ఇచ్చింది. ఏ మాయ చేసావే సినిమా ప్రమోషన్స్‌లో తాను పాల్గొనడం లేదని తెలిపింది. అసలు ఈ పుకార్లు ఎక్కడి నుంచి వస్తున్నాయో తనకు అర్థం కావడం లేదని పేర్కొంది సమంత. నిజం చెప్పాలంటే ప్రమోషన్స్‌కు దూరంగా ఉంటున్నా అంటూ స్పష్టం చేసింది.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in